

2వ పేజీలో...

# ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త: వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 20, డిసెంబర్ 2025
16 పేజీలు



**నేటి నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు**

# ప్రారంభం

- దశావతారాలలో దర్శనం ఇవ్వనున్న భద్రాద్రి రామయ్య
- నేడు మత్స్య అవతారంలో స్వామివారి దర్శనం
- తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనంకు ముమ్మర ఏర్పాట్లు
- ఈసారి అవతార ఏర్పాట్లో స్థానికుల భాగస్వామ్యం
- ఆకట్టుకోనున్న గిరిజనసాంప్రదాయాలు, సాంస్కృతి కార్యక్రమాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త

2వ పేజీలో...




2వ పేజీలో...

## అదిరిందయ్యా.. సర్పంచ్

- నూతన సంవత్సరానికి సమస్యల తోరణం..!
- ఎన్నికల పంచాయతీ ముగిసింది
- పైసల పంచాయతీ ఆరంభం కానుంది
- ప్రభుత్వం ఏ మేరకు నిధులు మంజూరు చేస్తుంది
- ఎమ్మెల్యేలు మంత్రులు అన్ని గ్రామాలకు సమపాళ్లగా చూస్తారా?
- ప్రతిపక్షాల గ్రామాలకు న్యాయం జరుగుతుందా ?

**కొత్త సంవత్సరం.. కొత్త సర్పంచ్**

ఖమ్మం, ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఇక నూతన పాలకవర్గం కొలువు తీరనుంది. కొత్త సంవత్సరంలో కొత్త పాలకవర్గం గ్రామాలలో సందడి చేయనున్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కొత్త కొత్తగా కనిపిస్తున్న సమస్యలు మాత్రం పాతవి గానే దర్శనం ఇవ్వనున్నాయి. ఇక గ్రామాలలో తిరగాలంటే ప్రజలకు ఇచ్చిన హామీలు నిరంతరం గుర్తుకు వస్తూనే ఉంటాయి. ఇచ్చిన హామీలు అమలు కావాలంటే అందుకు అవసరమైన నిధులు ఉండాలి. ఉంటే పంచాయతీ వద్ద పుష్కలమైన నిధులు ఉండాలి. లేదా ఎమ్మెల్యే కోటా నుంచైనా, మంత్రులు ప్రతిపాదించిన సిఫార్సుల మేరకు విధులు



2వ పేజీలో...

## గిరిజన ఆదివాసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది

- గిరిజనుల అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేశారో సీఎం శ్వేతపత్రం విడుదల చేయాలి
- గొత్తి కోయ గూడెంలో 72 ఆదివాసీ కుటుంబాలను రోడ్డున పడేశారు
- వాళ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి.. లేదంటే రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం
- కొత్తగూడెంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం మంత్రులు కృషి చేయాలి
- ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలి
- అందుకోసం బీజేపీ నేతలు, చంద్రబాబు నాయుడు సహకరించాలి
- ఓసీ2 మైన్ ను ప్రైవేట్ పరం చేసే కుట్రను అడ్డుకుంటాం
- సింగరేణి కార్మికుల సమస్యపై జాగృతి నిరంతరం పోరాటం చేస్తుంది
- భద్రాద్రి రామాలయానికి రేవంత్ ఇస్తానన్న నిధులు వెంటనే విడుదల చేయాలి

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

భద్రాచలం,ప్రభాతవార్త :

# నేటి నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభం

**భద్రాచలం, ప్రభాతవార్త**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు నేడు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో శ్రీస్వామివారు దశావతారాలలో భక్తులకు దర్శనమివ్వనుండగా శనివారం మత్స్యావతారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించనున్నారు. ఈసారి అవతారాలు ఏర్పాట్లకు స్థానికులను భాగస్వామ్యం చేస్తుండగా మొదటి రోజు కూరగాయల మార్కెట్ వర్తక సంఘం వచ్చే అవతారం అలంకారం చేయనున్నారు.ఇందుకు గాను స్వామి వారిని భక్తుల దర్శనార్థమై ఆశీనులను చేయడానికి దేవస్థాన అధికారులు మిథిలా స్టేడియంలో ఆకర్షణీయంగా స్టేజీని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఈనెల 29, 30వ తేదీలో నిర్వహించనున్న తెప్పోత్సవం,ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు సైతం తుది దశకు చేరుకున్నాయి. పట్టణ వ్యాప్తంగా గల రామాలయానికి ప్రధాన రహదారులలో స్వాగత ద్వారంలను సైతం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముక్కోటి ఏర్పాట్లు గావిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి కె. దామోదర్ రావు ఇటీవల ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సైతం వెల్లడించారు. దీనిలో భాగంగా ఉదయం 4 గంటల నుంచే వైకుంఠ ద్వారదర్శనం ప్రవేశం కొరకు క్యూలైన్లలోకి ప్రవేశానికి అనుమతిస్తున్నట్లు, వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 2.30 గంటల నుంచే శ్రీస్వామి వారి మూలవరుల ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం కూలైన్ల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులకు అందుబాటులో ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎంతమంది భక్తులు వచ్చినా సరిపోయేలా ప్రసాదాన్ని చేయించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ కొరకు కళ్యాణ మండపం స్టేడియం వద్ద స్థలాన్ని కేటాయించడం జరిగిందని, 4 సమాచార కేంద్రాలు, 5 చోట్ల మరుగుదొడ్డి, మూత్రశాలలు, విస్తా కాంప్లెక్స్ పక్కన ఉచిత వసతి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రాలు 8. అన్ని ప్రధాన కూడళ్లలోను చల్లని మంచినీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఏర్పాట్లలో తన మార్క్ చూపించనున్న జిల్లా కలెక్టర్ఈ యేడు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సరికొత్త సాంప్రదాయానికి నాంది పలికారు. భద్రాచలంకు వచ్చే భక్తులకు గిరిజన ప్రజల సాంస్కృతిక సాంప్రదాయాలు తెలిసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ తరుణంలో గత సంవత్సరం మాదిరిగానే గోదావరి తీరంలో భక్తులు విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వెదురు గుడిసెలు, తడికెలు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలు ఉట్టిపడేలా గుడారాలు, ఆదివాసీ వస్తువులు, ఉత్పత్తులు, వంటకాల స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ తరుణంలో ఏర్పాట్లు ఎక్కడి వరకు వచ్చాయన్నది స్వయంగా కలెక్టర్ పర్యటించి పరిశీలిస్తున్నారు. సిబ్బందికి తగు సూచనలను, సలహాలను అందిస్తున్నారు. గుడారాల వద్ద ఆదివాసీ విద్యార్థులతో, కళాకారులతో సాంస్కృతిక నృత్యాలు నిర్వహించేందుకు కసరత్తులను సైతం చేస్తున్నారు.దీంతో ఈ సారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సలు ఏర్పాట్లు కొత్తగా జరుగుతుండడంతో అధిక సంఖ్యలో భక్తులు భద్రాద్రికి వచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు. కలెక్టర్ నిర్ణయంతో ఈ నూతన సాంప్రదాయం విజయవంతం అవ్వాలని, ఇదిలా కొనసాగి జిల్లా కలెక్టర్ తన మార్క్ చూపిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్కు భక్తులు, తమ సాంప్రదాయాలను చాటి చెప్పేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్కు ఆదివాసీ సంఘాలు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అదిరిందయ్యా సర్పంచ్

**(మొదటి పేజీ తరువాయి..)**

విడుదల కావాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నిధులు ఏం మేరకు గ్రామ అభివృద్ధికి సరిపోతాయో ప్రజలకు తెలియంది కాదు. అధికార పార్టీ పంచాయ తీలకు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పంచాయ తీలకు సమానంగా నిధులు కేటాయింపులు జరుగుతాయా లేదా అన్నదే ఇప్పుడు అనేక ప్రశ్నలకు కేంద్ర బిందువుగా మారింది.

**ఎన్నికల ఫలితాల్లో స్పష్టత - రాజకీయాల్లో సంక్లిష్టత**

ఖమ్మం జిల్లాలో ముగిసిన గ్రామ పంచా యతీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వెలువడ్డాయి. అధిక సంఖ్యలో సర్పంచ్, వార్డు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నప్పటికీ, అనేక గ్రామాల్లో ప్రతిపక్షాలు ఊహించని రీతిలో విజయం సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారింది. ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థులు, స్థానిక ప్రభావవంతుల విజయాలు పార్టీ రాజకీయాలకు సవాల్గా మారాయి.

**ప్రతిపక్షాల ఆశ్చర్యకర విజయం**

కొన్ని మండలాల్లో కాంగ్రెస్కు అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ, బిఆర్ఎస్, సిపిఎం మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు, అలాగే పార్టీకి అతీతంగా పోటీ చేసిన స్వతంత్రులు సర్పంచ్ స్థానాలు దక్కించుకోవడం గమనార్హం. ఇది పూర్తిగా స్థానిక సమస్యలు, వ్యక్తిగత నమ్మకం, గ్రామస్థాయి రాజకీయ సమీకరణల ప్రభావాన్ని సూచిస్తోంది. రాష్ట్ర రాజకీయాల కంటే గ్రామ రాజకీయాలు భిన్నంగా సాగుతున్నా యన్న అభిప్రాయం బలపడుతోంది.ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం గ్రామాల్లో ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే ఇకపై అభివృద్ధి నిధులు సమానంగా అందుతాయా? సర్పంచ్ కాంగ్రెస్కు చెందకపోయినా, ఆ గ్రామాలకు ప్రభుత్వం సముచిత నిధులు మంజూరు చేస్తుందా అనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. గత అనుభవాల నేపథ్యంలో రాజకీయ అనుబంధాల ఆధారంగా అభివృద్ధి జరుగుతుందనే భావన గ్రామాల్లో ఉంది.

**పంచాయతీ వ్యవస్థ పనితీరు పై దృష్టి**

గ్రామ పంచాయతీలు కేవలం రాజకీయ ప్రతినిధులుగా కాకుండా అభివృద్ధి యంత్రాం గంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, పల్లె ప్రగతి పనులు వంటి అంశాల్లో సర్పంచుల పనితీరే గ్రామ అభివృద్ధికి ప్రమాణంగా నిలవనుంది. ఎన్నికల్లో గెలిచిన వారంతా రాజకీయ భేదాలు పక్కనపెట్టి పాలనపై దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడింది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అనంతరం గ్రామాభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.అయితే ఈ నిధుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా జరిగితేనే ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. ముఖ్యంగా ప్రతిపక్ష సర్పంచులు ఉన్న గ్రామాలకు కూడా సమానంగా నిధులు అందిస్తే ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉందని చాటినట్లవుతుంది.

**అధికారులు - ప్రజాప్రతినిధుల సమన్వయం కీలకం**

గ్రామాల అభివృద్ధి విజయవంతం కావాలంటే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. రాజకీయ విభేదాల కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోతే నష్టపోయేది గ్రామ ప్రజలే. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సమన్వయ పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.ఈ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఖమ్మం జిల్లాలో భవిష్యత్తు రాజకీయాలకు సంకేతాలుగా మారే అవకాశముంది. స్థానిక స్థాయిలో ప్రజలు వ్యక్తి నమ్మకానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్న విషయం స్పష్టమైంది. ఇదే ధోరణి కొనసాగితే రానున్న ఎన్నికల్లో పార్టీలు అభ్యర్థుల ఎంపికలో మరింత జాగ్రత్త వహించాల్సి వస్తుంది.మొత్తంగా ఖమ్మం జిల్లాలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య బలాన్ని చాటాయి. ఇప్పుడు అసలైన పరీక్ష ప్రారంభమైంది. ఎన్నికల్లో గెలిచిన ప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి ఎంత వరకు కట్టుబడి ఉంటారో, ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తుందో గ్రామ పాలన ఎలా సాగుతుందో అనే ప్రశ్నలు ప్రజల నుంచి ఉత్పన్నం అవుతున్నాయి. కొత్త సంవత్సరం .. కొత్త పాలకవర్గం .. కొత్త పదవి.. అదిరిందయ్యా సర్పంచ్.

# ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, ఎన్డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మలతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి , ఎన్డిఎంఏ అధికారులు మాట్లాడుతూ... జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ.. , ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు మరియు తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఇరిగేషన్ ఈజీ అర్జున్ రావు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు, డి సెక్షన్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది

**భద్రాచలం,ప్రభాతవార్త :**

జాగృతి సంస్థ 19 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం భద్రాచలంలో కవిత పర్యంటించారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని అనంతరం స్థానిక కేకే ప్యాలెస్లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా ప్రజల సమస్యలు తెలుసుకోటానికి జనం బాట కార్యక్రమం పెట్టుకున్నామని, అన్ని జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటన చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని, వచ్చి పోయామా అన్నట్లు కాకుండా ముందే మా టీమ్ సమస్యలను గుర్తిస్తోందని, దాని గురించి జనం బాట పర్యటనలో తెలుసుకొని సావధానంగా వాటి పరిష్కారానికి కూడా పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 13 జిల్లాలు పర్యటించామని, 14 వ జిల్లాగా కొత్తగూడెం వచ్చామని, కొత్తగూడెం అనగానే చాలా కంపెనీలు, సింగరేణి సంస్థతో ఎంతో అభివృద్ధి చెందిందని భావిస్తామని, వాళ్లకు హైదరాబాద్ వచ్చే అవసరమే ఉండదని మేము అనుకుంటామని, కానీ అదంతా గతమని, ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఈ ప్రాంతంలో ట్రైబల్స్ పాపులేషన్ చాలా ఎక్కువగా ఉంటుందని, గిరిజనులకే ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్, పంచాయితీ సీట్లు ఎక్కువగా ఉన్నాయని, మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు జీరో శాతం రిజర్వేషన్లు అంటే ఇక్కడ ఎంత ట్రైబల్ జనాభా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని, కానీ గిరిజన కార్పొరేషన్ మాత్రం నిర్వీర్యం చేశారని, గత 30 ఏళ్లుగా ఒక్కరిని కూడా రిక్రూట్ చేసుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. గిరిజనుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ కు కనీసం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, ఈ భూమి మూలవాసులకు ఒక్క మంచి అయిన చేశామా అన్నది ప్రభుత్వాలు ఆలోచించుకోవాలని, ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేకంగా బీఈడీ కాలేజ్ ఉందని, కానీ వాళ్ల కోసం ఒక్క ట్రైబల్ డీఎస్సీ కూడా వేయలేదని, గిరిజనులంటే ఈ ప్రభుత్వాలకు ఎంత నిరక్ష ్యమ్లో గుత్తి కోయ తాండా వాసులను చూస్తే తెలుస్తుందని అన్నారు. సింగరేణి గనుల విస్తరణ కోసం గుత్తి కోయ తాండా మొత్తాన్ని తీసేశారని, దాదాపు 70 కుటుంబాలకు లక్ష రూపాయలు చేతిలో పెట్టి వాళ్లను పంపించేశారని, అసలు సింగరేణి ఎకరం భూసేకరణ చేసిన సరే పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, కానీ వారు గిరిజనులు అడగలేరని వారికి కేవలం లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, గిరిజనులు, ఆదివాసీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి శ్రద్ధ లేదని ఆరోపించారు. మణుగూరు థర్మల్ పవర్ స్టేషన్ కారణంగా భూమి కోల్పోయిన వారికి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇక్కడున్న ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావటంతో కొత్తగూడెం జిల్లాను పట్టించుకోవటం లేదంటున్నారని, కానీ కొత్తగూడెం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వచ్చేలా మంత్రులు కృషి చేయాలని, ఓసీ 2 గని మీద ఆధారపడి మణుగూరు ప్రజలు ఉన్నారని, కానీ ఆ మైన్ ను ప్రైవేట్ పరం చేస్తామని చెబుతున్నారని, అదే జరిగితే మణుగూరుకు మనుగడ ఉండదని తెలిపారు. స్వయంగా సింగరేణి సీఎండీ బలరాంనే మణుగూరు మైన్ మూసేస్తున్నామని చెప్పారని, దీంతో ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని, ఇక్కడి ప్రజల గురించి ప్రభుత్వం ఆలోచించాలని, ఇక సీతారామా పంప్ హౌస్ ను విజిట్ చేశామని,ఈ ప్రాజెక్ట్ కొత్తగూడెంలోనే ఉందని, కానీ ఇక్కడ ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రావని, నాగార్జున సాగర్ నీళ్లు వస్తున్న చోటికే సీతారామా ద్వారా నీళ్లు వచ్చేలా చేస్తున్నారని, ఈ ప్రాజెక్ట్ రూ. 7 వేల కోట్లతో మొదలై 13 వేల కోట్ల నుంచి ఇప్పుడు 19 వేల కోట్లకు చేరిందని, ఇక్కడున్న ముగ్గురు మంత్రులు కొత్తగూడెం జిల్లాకు కూడా నీళ్లు వచ్చే ఏర్పాట్లు చేయాలని, భద్రాచలం చుట్టు ఉన్న ఐదు గ్రామాలను ఏపీ లో కలిపారని, అసలు ముంపుతో సంబంధం లేని గ్రామాలను ఏపీ లో కలపటం అన్యాయమని, ఆ ఐదు గ్రామాల ప్రజలు ఏమీ కావాలన్న భద్రాచలం వచ్చే పరిస్థితి ఉందని, కానీ వారికి భద్రాచలం ఆరోగ్యశ్రీ వర్తించటం లేదని, కనీసం తక్షణ రిలీఫ్ గా ఆరోగ్యశ్రీ వర్తించేలా చేయాలని కోరారు. రాముల వారి మన్యాలు కాపాడుకోవాలంటే పురుషోత్తమం పట్నం లో రిటైన్ వాల్ కట్టాల్సిందేనని, దీని కోసం బీజేపీ ఎంపీలు, పెద్ద నేతలు ప్రయత్నం చేయాలని కోరారు. అయోధ్య కన్నా కూడా భద్రాచల రాముల వారి చరిత్రే గొప్పదని, స్వయంగా రాముల వారే దర్శనం ఇచ్చిన భద్రాచలం టెంపుల్ ను అభివృద్ధి చేసే మనసు బీజేపీకి రావటం లేదని, ఐదు గ్రామాల సమస్య బీజేపీ నేతలతోనే పరిష్కారమవుతుందని, వాళ్లే వెంటాపడి చేయించాలని, చంద్రబాబు నాయుడు కూడా ఈ సమస్య పరిష్కరానికి కృషి చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆరు గ్యారంటీలు, పెన్షన్లు ఇవ్వకుండా ఎలా మాట తప్పాడో...దేవుడి విషయంలోనూ అలాగే మాట తప్పారని, ఇటీవల కొత్తగూడెం లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన జరిగిందని, అందులో భాగంగా గతంలో ఉన్న మైన్స్ స్కూల్ నే ఎర్త్, సైన్స్ యూనివర్సిటీ చేస్తున్నామని చెప్పారని, కానీ రూపాయి కూడా ఇవ్వలేదని, సిబ్బంది లేరని, కోర్సులు లేవని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే మైన్స్ స్కూల్ ను కాకతీయ ఇంజనీరింగ్ యూనివర్సిటీ అని చెప్పి రూపాయి ఇవ్వకుండా మోసం చేసిందని తెలిపారు. కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ కు మూడు చోట్ల స్థలాలు చూశారు కానీ ఎయిర్ పోర్ట్ పనులు మొదలు కాలేదని, కొత్తగూడెంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలంటే ఎయిర్ పోర్ట్ రావాల్సిందేనని, కొత్తగూడెం బై పాస్,సేతు వారధిని మంత్రులు సీరియస్ గా తీసుకొని పూర్తి చేయాలని, ఇక సింగరేణి విషయానికొస్తే కొత్త మైన్స్ లేవని, ఉన్న వాటిని మూసేస్తున్నారని, కార్మికులకు ఏమాత్రం ఈ ప్రభుత్వం మంచి చేయటం లేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం కార్మికుల సొమ్ము పదికోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు.

## ఎన్ని నిర్బంధాలు విధించినా బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించారు

### మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



**తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఇంటి వద్ద బీఆర్ఎస్ సర్పంచ్‌లను, వార్డు మెంబర్లను సన్మానించిన అనంతరం రెడ్డెం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని అభివృద్ధి కార్యక్రమాలు కావాలంటే కాంగ్రెస్‌కు ఓట్లేయాలని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో యాభై ఓట్ల లోపు 40 పంచాయితీలు ఓడిపోవడం జరిగిందని, తల్లాడ, అన్నారుగూడెం గ్రామపంచాయితీలలో మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావులు నాయకులను సమన్వయం చేసి, గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని అధ్యక్షుడిని నూతన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, గొల్ల ప్రభాకరరావులను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు సంపూర్ణమద్దతు ప్రకటించేలా కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా కేశవాపురం స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ వనిగండ్ల మాధవరావును కూడా సన్మానించారు.

## సర్పంచ్‌ను సన్మానించిన దూపాటి



**తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ఇటీవల నూతనంగా ఎన్నికైన తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావును రాజులబజార్‌లో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు ఆధ్వర్యంలో సన్మానించారు. రాజుల బజార్ అభివృద్ధికి కృషిచేయాలని ఈ సందర్భంగా కోరారు.

## రైతులకు యూరియా యాప్ మీద అవగాహన



**తల్లాడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో పిఏసిఎస్ నూతనకల్, తల్లాడ రైతు వేదిక నందు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ రైతులకు యూరియా యాప్ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మొబైల్ నెంబర్‌ను ఉపయోగించి యూరియా బుకింగ్ అప్లికేషన్‌లో సులభంగా లాగిన్ అవ్వవచ్చన్నారు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు హసీనా, త్రివేణి, కైసర్, నవ్య, రైతులు పాల్గొన్నారు.

## ఖనిజ సంరక్షణ వారోత్సవాలు

**మేళ్లచెరువు, డిసెంబర్19, ప్రభాతవార్త:**

గనుల, పర్యావరణ ఖనిజ సంరక్షణ వారోత్సవాలు మేళ్లచెరువు లోని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమములో యూనిట్ హెడ్ యన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గనుల, పర్యావరణ ఖనిజ సంరక్షణ కు మై హోమ్ ఇండస్ట్రీస్ సిమెంట్స్ ఎంతగానో కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

## విద్యారంగంలో ఎన్జీవో సంస్థల జోక్యం తగ్గించాలి



**కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

విద్యారంగంలో ఎన్జీవో సంస్థల జోక్యాన్ని తగ్గించాలని యుటిఎఫ్ కామేపల్లి మండ ల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎం.నరసింహారా వు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 28,29 తేదీలల్లో జనగామలో నిర్వహిస్తు న్న రాష్ట్ర విద్యా సదస్సు,రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు విజయవంతం కోరు తూ మండల వ్యాప్తంగా సంఘం ఆధ్వ ర్యంలో ప్రచారం ముమ్మురంగా నిర్వహిం చారు.మహాసభలకు సంబంధించిన వా ల్ పోస్టర్లను ముచ్చర్ల,కొమ్మినేపల్లి పాఠశా లల్లో శుక్రవారం ఆవిష్కరించారు.అనంత రం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ను బోధనకే పరిమితం చేయాలని కోరా రు.పెండింగ్ డిఏ లు విడుదల చేయాల ని,పిఆర్ సి ని వెంటనే అమలు చేయాల ని డిమాండ్ చేశారు.విద్యా సదస్సు,సం ఘం మహాసభలకు సంఘ సభ్యులు,ఉ పాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సంఘ స భ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తల పరామర్శించిన కట్ల

**వైరా టౌన్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త)**





వైరా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు లాలాపురం గ్రామం నందు బి ఆర్ఎస్ పార్టీ నాయకుల చేతిలో దాడికి గురికాబడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసుంగాలపాటి రవిని. టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, లు పరామర్శించారు. ఇటువంటి దాడులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయపడాల్సిన అవసరం లేనేలేదని..వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ బాధితుని తో ఫోన్ లో పరామర్శించి ధైర్యం చెప్పారు.చట్టపరమైన చర్యలు వారికి తప్పవని.. కేవలం వారు ఉనికి కోసమే ఇటువంటి అనుచిత దాడులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లి నాగి,కట్ల నాగరాజు,ధర్నా రాజశేఖర్,రేచర్ల రాముడు,రేచర్ల సత్యం, చేపల సొసైటీ చైర్మన్ రహీం,పరస రవి, బందారు తిరుపతిరావు కొల్లి రమేష్,కొల్లి రమేష్పింతనవు ప్రసాద్, మోదుగు వెంకటి, పానములపాటి రమేష్, ఎస్కె కాసిం,నామ శ్రీనివాసరావు,బాలమర్తి నాగేశ్వరరావు,మెరుగు నాగరాజు,ఏం రామారావు,తేలూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైలు బోగి లో వ్యక్తి మృతి...

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**



శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో విజయవాడ నుండి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ కు వచ్చిన రైలు బండి నెంబర్ 67215 ప్యాసింజర్ లో ఒక గుర్తు తెలియని మగ మనిషి (40 45) రైలు బోగిలో సీటు మీద నుండి కిందపడి నోట్లో నుంచి నురగవస్తు అపస్మారక స్థితిలో చనిపోయినట్లుగా ఉన్నాడని సహ ప్రయాణికులు గుర్తించారు. ఈ విషయాన్ని ప్యాసింజర్ ట్రైన్ మేనేజర్, గార్డు కి సమాచారం ఇవ్వగా అతను చూసి డిప్యూటీ ఎస్ఎస్ బి డి సి ఆర్ స్టేషన్ మాస్టర్ కు సమాచారం ఇచ్చాడు. వెంటనే వారు 108 వారికి సమాచారం ఇచ్చి పిలవగా వారు వచ్చి చూసి పల్స్ లేనందున ఇతను మరణించి ఉన్నట్లు చెప్పడంతో రైల్వే కానిస్టేబుల్ అశోక్, ఆర్పిఎఫ్ ఏఎస్సై ప్రభాకర్ రావు ఇరువురు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్ చూసి మరణించినాడని నిర్ధారణ చెశారు. డిప్యూటీ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదుతో ఎస్సై జి ఆర్ పి డోర్నకల్ జే సురేష్ కేసు నెంబర్ 52/2025 యూ/ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ గా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నార. మృతుని బ్యాగ్ యందు ఆధార్ జిరాక్స్ లో పోతురాజు శ్రీను అని, స్వాతి స్కూల్ రోడ్ పాల్వంచ అని యున్నది. ఈ వివరములు తెలిసినవారు 8712658606 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని అధికారులు కోరారు.

# నేరాలు-దారుణాలు

## రెండు చెక్కు బౌన్స్ కేసులలో ఇద్దరికీ జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

రెండు వేరువేరు కేసులలో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి. రవికుమార్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... కొత్తగూడెం టౌను మేదర బస్తీ కి చెందిన బ్రిజిలాల్ అగర్వాల్ మహాలక్ష్మి త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నడుపుచున్నాడు. సొసైటీలో భాగంగా మధుర బస్తీకి చెందిన జంగం సత్యనారాయణ రూ.1,24,000, 2013 డిసెంబర్ 16 న తీసుకొని ప్రామిసరీ నోటు వ్రాయించి ఇచ్చాడని, నెల వారీగా రూ.5000 జమ చేయాలని గ్యారెంటీ అగ్రిమెంట్ ఇచ్చాడు. అఖిల్ నెలవారీగా డబ్బులు చెల్లించినందున డబ్బులు డిమాండ్ చేయగా జంగం సత్యనారాయణ 2013 డిసెంబర్ 16న, 2017 అక్టోబర్ 10 లక్షల 17వేల రూపాయల 330 రూపాయల గల విలువగల చెక్కు బ్రిజర్ అగర్వాల్ ఇచ్చారని అట్టి చెక్కును 2017 అక్టోబర్ 17న బ్యాంకులో జమ చేయగా చెక్కు బౌన్స్ అయినదని లీగల్ నోటీస్ ఇచ్చినప్పటికీ చెల్లించే అట్టి డబ్బులు చెల్లించ నందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో సాక్షుల విచారణ అనంతరము జంగం సత్యనారాయణ పై నేరం ఋజువు కాగా, అతనికి ఆరు నెలల జైలు శిక్ష మరియు రూ. 5,000/ జరిమానా రూ.1,95,000/ ల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు. రెండవ కేసులో బ్రిజిలాల్ అగర్వాల్ వద్ద మేదర బస్తీకి చెందిన జీడి కుమార్ 2013 డిసెంబర్ 16న రూ.1,24,000/ నగదు తీసుకొని ప్రాంసరీ నోటు, గ్యారెంటీ అగ్రిమెంట్లు వ్రాయించి ఇచ్చాడని నెల వారి రూ.5,000/ అట్టి డబ్బులు చెల్లించ నందున ఫిర్యాదు దారు డిమాండ్ చేయగా 2015 అక్టోబరు 10 న 1,11930 రూపాయలకు గాను చెక్కు ఇచ్చాడని అట్టి చెక్కును గణేష్ బస్తీ ఎస్బిఐ నందు ఫిర్యాదు దారు దాఖలు చేయగా అట్టి చెక్కు బౌన్స్ కాగా లీగల్ నోటీస్ ఇచ్చిన ప్పటికిని డబ్బులు చెల్లించనందున కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు సాక్షుల విచారణ అనంతరం జీడి కుమార్ పై నేరం ఋజువు అయింది. అతనికి ఆరు నెలల జైలు శిక్ష రు .5,000 జరిమానా తో పాటు 1,95,000 రూపాయల నష్టపరిహారం పిర్యాదు దారునికి చెల్లించాలని తీర్పునిచ్చారు.

## సర్వేకల్ క్యాన్సర్ ను నివారించవచ్చు

### డాక్టర్ భూక్యా రాములు

**ఏన్కూరు,డిసెంబర్ 19, ప్రభాత వార్త:**



హెచ్.పి.వి.వ్యాక్సిన్ ద్వారా 14 నుంచి15 సంవత్సరాల బాలికలకు సర్వేకల్ క్యాన్సర్ ను నివారించవచ్చని ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.పి.వి.వ్యాక్సిన్ పై ఓరియంటే షన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఎం.ఎల్.పి.హెచ్ లు..ఏఎన్ఎంలు..ఆశావర్క ర్లు..సూపర్వైజర్లకు ఆయన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా భూక్యా రాములు మాట్లాడుతూ..హెచ్.పి.వి వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల బాలికలలో 90 శాతం సర్వేకల్ క్యాన్సర్ ను రాకుండా కాపాడుకోవచ్చు అని ఆయన అన్నారు.ఈ వ్యాక్సిన్ బయట వేయించుకోవాలంటే సుమారు 4000 రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు.గ్రామాల్లో ఈ వ్యాక్సిన్ గురించి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మట్కా జూదరుల అరెస్టు

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

మూడో పట్టణ పోలీసులు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో మట్కా ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. కొత్తగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్రాంచ్ వెనుకవైపు గల కూలీలైన్లో ఈ ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మూడో పటాన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. పట్టుబడిన వీరి వద్ద నుండి 14,170 రూపాయల నగదును, 06 మొబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో... ఊమ్మళ్ల దుర్గాప్రసాద్, రాచర్ల రాజు, ఇందారపు పవన్ కుమార్, మేకతోటి విజయకుమార్, మనబోతుల రామ్ కుమార్, వాగబోయిన రాము లు ఉన్నారు. ఎవరైనా మట్కా, బెట్టింగ్, పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.. డిఎస్పి రెహమాన్ సూచనలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ శివప్రసాద్ వెల్లడించారు.


## హాస్టల్ విద్యార్థులకు రంగులు వితరణ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టి పార్టీ ద్వారా సేకరించిన నగదు నుండి రూ.15 వేల విలువైన 140 రగ్గులను శుక్రవారం సరస్వతి శిశు మందిర్ అవాస విద్యాలయం విద్యార్థులకు అందజేశారు.గతంలో కూడా కెమిస్ట్ మహిళలు ప్రభుత్వ స్కూల్స్ లో విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్స్ హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ అధ్యాపకురాలు గీతా,కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు సోమశేఖర్ పరిమి, అధ్యాపక సిబ్బంది, కెమిస్ట్



మహిళా సభ్యులు పాల్గొన్నారు.




## విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడండి

**- ఏడిఈ ప్రభాకర్ రావు, విద్యుత్ శాఖ మండల ఏఈ మోహన్ రెడ్డి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





ముక్కోటి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పర్ణశాల పుణ్యక్షేత్రానికి విద్యుత్ సరఫరా విషయంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ సిబ్బందిని ఏడిఈ ప్రభాకర్ రావు, విద్యుత్ శాఖ మండల ఏఈ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆదేశించారు. ముందుగా వారు పర్ణశాల సబ్స్టేషన్ వద్ద సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తగు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యుత్ తీగల విషయంలో ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి చెట్ల కొమ్మల తొలగింపు చూడాలన్నారు. డిటిఆర్ మెయింటెనెన్స్ చూడాలన్నారు. అనంతరం వారు సిబ్బందితో కలిసి పర్ణశాల పుణ్యక్షేత్రం పరిధిలోని విద్యుత్ సరఫరా ప్రాంతాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్స్ ఉదయ్, రాజయ్య, లైన్మెన్ కృష్ణ, వెంకట్, ఏఎల్ఎం రామచందర్, జెఎల్ఎం చిన్న రామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు అభినందనీయం

**- కల్వకుంట్ల కవిత**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో గత పద్నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా పర్యావరణ హితం కోసం మొక్కలు నాటి, వాటిని వృక్షాలుగా మారుస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని, ప్రతీ ఒక్కరు తమ వంతు భాద్యతగా మొక్కలు నాటాలని, నిజామాబాద్ మాజీ ఎం. పి. తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం పట్టణం లోని శాంతి నగర్ లో గల తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు నివాసం ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, విశ్రాంత డిగ్రీ కళాశాల ఆచార్యులు తిప్పన సిద్దులు, వి. కృష్ణ, టి. హిమబిందు, కన్హయ్య లాల్, గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు రాంజీ, పృథ్వీ, రమ్య, నవీన్, సుమ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పర్ణశాలలో అధ్యాయనోత్సవాలు ప్రారంభం

**- మొదటిరోజు మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న పర్ణశాల రామయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల క్షేత్రంలో నేటి నుంచి శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల ప్రారంభంకారున్నాయి. మొదటి రోజు మత్స్యావతారంలో పర్ణశాల రామయ్య దర్శనం ఇవ్వనున్నారు. అదేవిధంగా ఈనెల 29,30వ తేదీలలో తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అంగరంగ వైభవంగా నిర్వహించడం ఉన్నట్లు కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు తెలియజేశారు.

## ప్రతి పిల్లవాడికి ఉద్దీపకం పుస్తకాలు అందజేయాలి

**- చర్లలోని మారుమూల పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో**



**చర్ల ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం చర్ల మండలంలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న తిమ్మిరిగూడెం జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు ఉపాధ్యాయుని పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నెల రోజుల తర్వాత తప్పనిసరిగా ఈ పాఠశాలను సందర్శిస్తానని, ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం కూడా చాలా తక్కువగా ఉందని, పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈసారి ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని, సంబంధిత ఎస్సిఆర్పి ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్ సి ఆర్ పి జయ ప్రకాష్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం నరసింహారావు, ఉపాధ్యాయుడు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన మాజీ యంయల్ఏ తాటి వెంకటేశ్వర్లు..

సారపాక ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, 3వ వార్డు సభ్యురాలు బాలి కనకరత్నం లను అశ్వారావుపేట మాజీ యంయల్ఏ, మాజీ ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపసర్పంచ్ గా ఎన్నికైన కన్నెదారి రమేష్ సారపాక లోనే పుట్టిపెరిగిన వ్యక్తి, అలాగే ఓ వ్యాపారవేత్త గా కూడా సారపాక వాసులకు సుపరిచితమేనని, 1999 నుండి ఆయన నాకు మంచి దోస్త్ అని, నూతన వార్డు సభ్యురాలు కనకరత్నం భర్త బాలి శ్రీహరి మాజీ ఎంపీటీసీ గా సారపాక వాసులకు ఆయన చేసిన సేవలు, గోదావరి వరదల సమయంలో వరదబాధితులను పునరావాస కేంద్రానికి తరలించరని, ఆయన బాటలోనే కనకరత్నం ఓ వార్డు సభ్యురాలిగా తన సేవలు అందించాలని అన్నారు. సారపాక పంచాయతీ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన నాయకులు పోటు రంగారావు, గోనే దారుగ,మారం వెంకటేశ్వరరెడ్డి, ఐటీసీ పీయస్ పీడి అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ తో పాటు మిత్రపక్షాల నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరున శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**- ఐటిడిఏ పి ఓ బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని బ్యాడ్మింటన్ క్రీడాకారులతో అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లను ఈనెల 23, 24వ తేదీలలో రాత్రి 7:00 కు ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం నందు ప్రారంభించి, నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని, ఎంట్రీ ఫీజు కట్టిన వారు తమ పేరుతో పాటు, తమతో పాల్గొనే పార్ట్నర్ పేరు తెలిపి, ముందు తెలిపిన పార్ట్నర్ తో మాత్రమే ఈ క్రీడలలో పాల్గొనాలని ఆయన అన్నారు. బ్యాడ్మింటన్ క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.8,000/,రెండవ బహుమతి 6,000/, మూడవ బహుమతి 4,000/, చతుర్థ బహుమతి 2,000/రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ బ్యాడ్మింటన్ క్రీడలు అవుట్డోర్ క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని, ఇండోర్ క్రీడ కారులకు పాల్గొనే అవకాశం లేదని ఆయన అన్నారు. ఆసక్తిగల బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ ఎంట్రీ ఫీజు ఈనెల 22వ తేదీ రాత్రి 10 గంటల వరకు 9948839775, 9 6 7 6 3 9 10 61 ఫోన్ నెంబర్లకు ఫోన్ పే ద్వారా 500 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలుపుతూ, ఇతర వివరములకు పై నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# సి అండ్ ఎండి, డైరెక్టర్ (పా) స్పందించాలి...

**- ఎస్అండ్ పిసిలో నిలువు దోపిడిపై ఆరా తీయాలి...**

**- విజిలెన్స్, ఏసీబీతో విచారణ చేపట్టండి**

**- కార్మికులు, నిరుద్యోగుల విన్నపం**

కొత్తగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు తావులేదు... అవినీతిని వృధాగా సింగరేణి సంస్థగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామంటూ సింగరేణి యాజమాన్యం నువ్వు వైపు చెప్తుంటే మరోవైపు అధికారులు మాత్రం తమ శాఖల్లో అందిన కాడికి దోచుకుంటూ తమకు నచ్చిన వారికి ఔట్సోర్సింగ్ నియామకాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సెక్యూరిటీ విభాగంలో నిలువు దోపిడీ జరుగుతోంది... అధికారులు పోస్టులను పంచుకొని తమకు నచ్చిన వారికి బేరసారాలతో విక్రయం చేస్తున్నారు... అంటూ గత నెల 23వ తేదీన ఖివార్తాఖిపత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు స్పందించి ఆరా తీశారు. అయితే సింగరేణి సంస్థ లో జరుగుతున్న అవినీతి అక్రమాలు ప్రత్యేకంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల పేరుతో జరుగుతున్న నిలువు దోపిడిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ వార్తాపత్రిక శీర్షికలు ప్రచురించింది. అయినా అధికారుల్లో చలనం లేకపోవడంతో నూతనంగా వచ్చిన సి అండ్ ఎండి, డైరెక్టర్ (పా)లు దీనిని సీరియస్ గా తీసుకొని విజిలెన్స్, ఏసీబీతో విచారణ జరిపించాలంటూ కార్మికులు, నిరుద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు కోరుకుంటున్నారు. ఆ తొమ్మిది పోస్టులే కాకుండా గతంలో జరిగిన అన్ని నియామకాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడి అధికారులు చేతివాటం ప్రదర్శించి తమకు అనుకూలమైన వారికి పోస్టులు ఇచ్చారా లేదా అర్హతలు ఉన్నవారికి పోస్టులు తగ్గాయా అనే విషయాలపై విచారణ జరిపించాలంటే వేడుకుంటున్నారు.



ఒక్కో పోస్టును 2 లక్షల వరకు అమ్ముకుంటున్నారని, అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై అర్హులైన వారిని కాదని, డబ్బులు ఇచ్చిన వారికి అమ్ముకుంటున్నారు. సదరు అధికారులు అక్రమాలకు పాల్పడడంతో అర్హులైన వారు ఉద్యోగాలు కోల్పోతున్నారు అంటూ ఆవేదన చెందుతున్నారు. ఇటీవల సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో సస్పెండ్ ఐన ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్ ని విధులనుంచి తొలగించిన తర్వాత అతని వద్ద లక్ష రూపాయల వరకు డబ్బులు తీసుకొని మరల 15 రోజుల తర్వాత డ్యూటీ లో తీసుకుంటున్నారని తెలుస్తోంది. సింగరేణిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి అండ్ ఎండి తో పాటు డైరెక్టర్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలని ఇందుకు సంబంధించి సదరు అధికారులు సింగరేణి కాంట్రాక్టర్ ను విచారించి బాధితులకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు.

## వెచ్చటి సాయం గొప్పదనం...

లక్ష్మీ ్మదేవిపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:



లక్ష్మీ ్మదేవిపల్లి మండలం అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న 50 ఆదివాసీ కుటుంబాలకు రగ్గులను పిల్లలకు 30 స్వెటర్లు వితరణ చేయడం జరిగింది. గత జూన్ నెలలో గంగమ్మ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కన్స్ట్రక్షన్ స్పెషాల్టీస్ ఐటీ సర్వీస్ ఇండియా (ప్రైవేట్) లిమిటెడ్ వారి సహకారంతో నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు



మాట్లాడుతూ.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన చలితో బాధపడుతున్న నిరుపేద గిరిజనులకు టీం సంభవ ఫౌండేషన్ ద్వారా రగ్గులు పంపిణీ చేయడం ఎంతో ఆనందకరమని చలి తీవ్రత నుంచి కాపాడుకునేందుకు ఈ రగ్గులు ఎంతగానో ఉపయోగపడతాయని దూర దృష్టితో ఆలోచించి ఒక చిన్న సాయం అందిస్తున్న టీం సంభవ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు గా ఉంటామని దాతలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు రూప్లానాయక్, బొబ్బెల రమేష్, తేజావత్ లాలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ లో సెమీ క్రిస్మస్...

రుద్రంపూర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో శుక్రవారం సెమీ క్రిస్మస్ ను హెచ్ ఓ డి జొన్నలగడ్డ క్రిస్టఫర్ అధ్యక్షతన వర్క్ షాప్ క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ రెఫెండ్ అభిజిత్,ఏరియా జనరల్ మేనేజర్ యాక్టింగ్, ఎం.వి.నరసింహారావు, సూర్యనారాయణ రాజు, ఐఎన్టియుసి, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, పివికే ఫిట్ ఇంజనీర్ శుభకర్ వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టీ.అనిల్, ఏ.ఉపేందర్ బాబు,ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం. మధు కృష్ణ, పాల్గొన్నారు, అనంతరం పాస్టర్ అభిజిత్ ఏసుక్రీస్తు గురించి మాట్లాడుతూ ఇతరులను నష్టపరచకుండా ఇరుగుపొరుగు వారితో మర్యాదగా అందరితో విశ్వాసపాత్రులుగా ఉండాలని క్రిస్టమస్ యొక్క ప్రత్యేకతను విపులంగా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు రజాక్, గట్టయ్య, ఏజీఎం సూర్యనారాయణ రాజు ఏరియా యాక్టింగ్ జీఎం నరసింహారావు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా జరిగే సెమీ క్రిస్మస్ వర్క్ షాప్ లో ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి చక్కని




వాతావరణంలో సెమీ క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించి నన్ను ఆహ్వాన్నిచి నందుకు క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుందర్ రాజ్ ఎలక్ట్రిషన్ 10 మంది డిఎల్ఆర్ ఆడపడుచులకు చీరలు అతిథులతో ఇప్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ బి వెంకట రామ్, యు రమేష్ బాబు, డి.భానుచందర్, రోషన్,ఎస్డి. యాకుబుద్దీన్, క్రిస్టియన్ సోదరులు సామ్యూల్ సుధాకర్, సంగవీర ఐమన్స్,జూనియర్ అసిస్టెంట్ కెనడి, సుందర్ రాజ్, కరుణాకర్, ఏసురత్నం, ప్రకాష్, శివ బోనాల, వెంకట్, అనూష, ప్రభాకర్, ప్రవీణ్, సతీష్, ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డి.ఎల్.ఆర్, కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు సంపత్ కుమార్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ పెద్ద కుమారుడు కొల్లు సంపత్ కుమార్ తల్లి కి తగ్గ తనయుడి గా పేరు పొందారు. సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి హెల్ప్ చేసే మంచి మనసున్న కొల్లు సంపత్ కుమార్ ని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు సంపత్ కుమార్ ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అఖిలేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేసారు.

# సింగరేణి మనుగడపై కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- టీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం**

**- సింగరేణి సంస్థ నిర్వీర్యానికి శ్రీకారం...**

**- ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి**

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**

కొత్తగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

కొత్తగూడెం బి ఎం ఎస్ భవన్ యందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశము కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పి .మాధవ నాయక్ ఏ బి కె ఎం ఎస్ కార్యదర్శి మాట్లాడుతూ... సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది పేర్కొన్నారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి–2 డీప్ సైడ్ (ఎక్స్టెన్షన్) బొగ్గు బ్లాక్.. విషయంలో సింగరేణిని పక్కన పెట్టి జెన్కోను ముందుపెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరిగిన ప్రత్యక్ష దాడిగా బీఎంఎస్ అభివర్ణించారు. గతంలో తాడిచర్ల బొగ్గు బ్లాక్ను ప్రైవేటు జన్కో పేరుతో కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి జరిగిన నష్టాన్ని కార్మికులు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో కూడా అమలు చేయాలనే ప్రయత్నం కార్మికుల ఉపాధిని, సంస్థ భవిష్యత్తును, రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టడమేనని బీఎంఎస్ స్పష్టం చేస్తోందన్నారు. మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్లో "సింగరేణి బొగ్గు బ్లాక్ వేలాల్లో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది" అని హెచ్చరించారు. అలాగే, గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటల్లో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారు. అదే సమయంలో, ఎఐటియుసి గుర్తింపు సంఘం, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం, సిఎంఓఏఐ అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో కూడా, వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఇంత స్పష్టమైన ప్రకటనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ వైఖరికి పరాకాష్ట కాదా? అని బీఎంఎస్ ప్రశ్నిస్తోందనీ పేర్కొన్నారు. సింగరేణి పరిరక్షణ పేరుతో ఎఐటియుసి, ఐఎన్టీయూసీ సంఘాలు ఇప్పుడు "ఐక్య పోరాటాలు" అంటూ కొత్త నాటకాలకు తెరలేపడం పూర్తిగా కార్మికులను మోసం చేయడమేనని బీఎంఎస్ ఆరోపిస్తోంది. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచి బొగ్గు గనులు సాధిస్తామని ప్రగల్భాలు పలికిన ఈ సంఘాలు, అధికారం చేజిక్కిన తర్వాత అధికార పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల నమ్మకాన్ని తాకట్టు పెడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, సింగరేణికి న్యాయం చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిజంగా తలుచుకుంటే, బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొని సింగరేణికి రావాల్సిన ప్రతి బొగ్గు బ్లాక్ను సాధించగల శక్తి ఉందన్న విషయం కార్మికులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ను సింగరేణికే వేలం పాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని, జెన్కో వేలంపాటల్లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే అన్ని నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని అన్నారు. సింగరేణి మనుగడపై రాజీ పడితే, కార్మికుల నుంచి తీవ్ర ఉద్యమాలు తప్పవు. సింగరేణి సంస్థను నాశనం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఎంఎస్ సహించదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ టిఎస్ పవన్ కుమార్, యూనియన్ ఉపాధ్యక్షులు రాంసింగ్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, జీవి కార్యాలయ కార్యదర్శి ఎం శ్రీనివాస్, కోశాధికారి బాలకృష్ణ, కార్పొరేటేరియా జాయింట్ సెక్రెటరీ, ఏ.ఠాగూర్, రంజిత్, మోహన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి వేడుకలను వేతనంతో కూడిన హాలిడేగా ప్రకటించాలి...

**- సింగరేణి వేడుకలకు ఎనిమిది లక్షలా?**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

మెస్సి పది నిమిషాల ఈవెంట్ కోసం సింగరేణి నిధులు 10 కోట్లు సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పండుగలా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం ఎనిమిది లక్షలా అని టీబీజీకేస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ఆరోపించారు. సింగరేణి ఉద్యోగులు ఘనంగా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గతంలో 47 లక్షలు సింగరేణిలోని వివిధ ఏరియాలకు కేటాయిస్తే రేపు జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం ఎనిమిది లక్షలు కేటాయించడం దారుణమన్నారు ఈ చర్య సింగరేణి కార్మికుల ఆత్మగౌరాన్ని దెబ్బతీయటమే అన్నారు. డీల్ఆర్,సింగరేణి కార్మికులు ఉద్యోగులు కష్టపడి తమ చెమట చుక్కలను రక్తాన్ని ధార పోసి బొగ్గు వెలికి తీస్తే ఇప్పుడున్న ఈ ప్రభుత్వం కొంతమంది అధికారులు కార్మికుల సొమ్మును ఇష్టరీతిన కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విదంగా కేటాయిస్తూ కార్మికులు పండుగలా జరుపుకునే వేడుకలకు మాత్రం నిధులను కేటాయించకుండా కార్మికుల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. మెస్సి వచ్చిన ఫుట్బాల్ కు 10 నిమిషాల ఆట కోసం పది కోట్ల స్పాన్సర్షిప్ చేసిన సింగరేణి యాజమాన్యం సివిల్ అభయహస్తం పేరిట కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అదేవిధంగా సి ఎస్ ఆర్, డి ఎం ఎఫ్ టి ఫండ్లను వందల కోట్ల రూపాయలను వివిధ ప్రాంతాలకు



తరలిస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలు వీధిలైట్ల పేరుమీద కార్మిక ప్రాంతాల్లో కార్మికుల క్వార్టర్లలో ఖర్చు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నేరుగా దుర్వినియోగం చేస్తుంది. ఈ సంవత్సరం 8 లక్షలు కేటాయించడం చూస్తే కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులతో పండుగల జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మరిచిపోతున్నారు. కనీసం కొంతమంది ఉద్యోగులకు ఇచ్చే ఉత్తమ కార్మిక అవార్డులను కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఒకపక్క వేతనం కూడిన హాలిడే గా ప్రకటించాలని అడుగుతుంటే ఇలా చేయడం కరెక్ట్ కాదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన ప్రశ్నిస్తున్నాం. ఈ రోజు సింగరేణి నిధులు ఎటు వెళుతున్నాయి కార్మికుల సంక్షేమం మరచి మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి నిధులను పక్కదారు పట్టిస్తు వ్యవహరిస్తున్న పద్ధతిని మార్చుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన హెచ్చరిస్తున్నాం. వెంటనే గతంలో లాగా ప్రతి ఏరియాకు మూడు లక్షల చొప్పున సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిధులు కేటాయించి కార్మికులందరూ సంబరంగా జరుపుకునే విధంగా చేయాలని కోరుతున్నాం.

# ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజం..

**- సఖ్యతతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలి..**

**- ప్రజా సమస్యల పరిష్కారానికి కలసి పనిచేద్దాం..**

**- వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్**


జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 19:








రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఎన్నికల అనంతరం సఖ్యతతో కలసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పల్లెల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించాలని, సమస్యల పరిష్కారం కోసం తన వంతు బాధ్యతగా ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల ఎన్నికల అనంతరం విజయం సాధించిన గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులకు మండల కేంద్రంలోని యల్లంకి గార్డెన్ లో శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎన్నికల రాజకీయం చాలా సున్నితమైన అంశమని, ఎన్నికల అనంతరం విభేదాలను వీడి కలసిమెలిసి ఉండాలని కోరారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్ల గెలుపు కోసం నాయకులతో పాటు కార్యకర్తలు వారి అభిమానులు అహర్నిశలు శ్రమిస్తారని, తమ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ వారిని విస్మరించవద్దని కోరారు. గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత నాదేనని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం సమిష్టిగా పనిచేయాల్సి ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్లకు, నూతన వస్త్రాలను బహుకరించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సొసైటీ డైరెక్టర్ సిరంశెట్టి రామారావు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, ధారావత్ రాంబాబు, చౌడం నరసింహారావు, లచ్చు నాయక్, రామిశెట్టి నాగేశ్వరరావు, లేళ్ల అప్పిరెడ్డి పలువురు నాయకులతోపాటు సన్మాన గ్రహీతలు పడమట నరసాపురం సర్పంచ్ సంగం లక్ష్మీ కుమారి నాగరాజు దంపతులు, ఉప సర్పంచ్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్, అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్ దంపతులు, చింతలతండా సర్పంచ్ ధర్మసోత్ పద్మ దంపతులు, కరివారిగూడెం సర్పంచ్ బోడ దుర్గ భీమారావు దంపతులు, వెంగన్నపాలెం ఉప సర్పంచ్ సిరంశెట్టి చిన్న సుబ్బారావు దంపతులు, సూరారం సర్పంచ్ చింత జగన్నాథం దంపతులు, గాంధీనగర్ సర్పంచ్ బానోతు మంగులాల్ దంపతులు, సాయిరాంతండా సర్పంచ్ బానోతు సుమలత, అన్నారుపాడు సర్పంచ్ భూక్య ప్రసాద్ దంపతులు, గుండెపుడి సర్పంచ్ భూక్య అరుణ దంపతులు, గుండ్లరేవు సర్పంచ్ చంద్రబాబు, కొత్తూరు సర్పంచ్ అక్కుల నరసింహారావు, పాపకొల్లు సర్పంచ్ బాదావత్ రాంబాబు దంపతులు, ఉప సర్పంచ్ తోట రామారావు, నల్లబండబోడు సర్పంచ్ గడిగ సింధు దంపతులు, పలు పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు








## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షల శిబిరం...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**



నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పారిశుద్ధ కార్మికుల రక్తం నమూనాలు సేకరించి మధుమేహం ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అశ్రద్ధ చేస్తే తీవ్రమైన సమస్యలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఇతర అధికారులు సిబ్బంది, క్షయ వ్యాధి నివారణ అధికారి పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ అన్నదానం మహాదానం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** మానవసేవే భగవంతుని సేవ అని ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దానిలో కొంత బీదవారికి సహాయం చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నటరాజ్ సెంటర్ లో శుక్రవారం పితృ అమావాస్య సందర్భంగా కొంతమంది దాతలు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల మాట్లాడుతూ... అన్నదానం మహాదానమని తోటి వారికి సహాయం చేస్తే భగవంతుని కృప లభిస్తుందన్నారు. గత నాలుగు నెలలుగా ప్రతి పితృ అమావాస్య రోజు 300 బీదలకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులను కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా అయ్యగారికి స్వయంపాకం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, మానవసేవే మాధవసేవ కార్యక్రమా నిర్వాహకులు బ్రహ్మశ్రీ బండారు సత్యనారాయణ చారి, శ్రీనివాసాచారి, గుత్తా శివన్నారాయణ, తొర్లికొండ సత్యం, దాసరి రాజు,నరసింహారావు, వెంకటేశ్వరరెడ్డి,రామాచారి, వీరాచారి సభ్యులు పాల్గొన్నారు.





## ముదిగొండ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నిమ్మతోట వేణు మాధవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 14 ఏళ్లలోపు బాలికలకు ఇచ్చే వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ద్వారా చికిత్స వ్యయ భారం తగ్గడంతో పాటు మరణాల శాతం కూడా తగ్గించే అవకాశం ఉందని, అందువల్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని



సూచించారు.క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవడానికి అంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్ – ఏ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ పుస్తకం ఉపయోగకరమని చెప్పారు. ఈ పుస్తకం ద్వారా క్యాన్సర్ మూలాలు, శాస్త్రీయ పురోగతి, శస్త్రచికిత్స, కీమోథెరపీ తదితర అంశాలపై అవగాహన కలుగుతుందని వివరించారు.ప్రతి గర్భిణీ స్త్రీకి పీహెచ్‌సీలోనే నార్మల్ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే పాఠశాలల్లో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇక కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 31, 2025 వరకు కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మాణిహర్షిత్, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, ఫార్మసిస్ట్ సత్యవతి, ఏఎన్ఎం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.




## యూరియాను ప్రక్షాళన చేసిన వ్యవసాయ శాఖ

- ఎక్కడ ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయనేది క్షణాలలో తెలుస్తుంది
- రైతుల సౌలభ్యం కోసమే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్
- ముదిగొండ మండల వ్యవసాయ అధికారిని సరిత

**ముదిగొండ ప్రభాతవార్త:** ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులకు యూరియా



కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను అమలులోకి తీసుకువచ్చినట్లు ముదిగొండ మండల వ్యవసాయ శాఖ అధికారి సరిత తెలిపారు.గత వానకాలంలో యూరియా కోసం రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ఆమె వివరించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పంట రకం, సాగు విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను ఏ డీలర్ వద్దైనా లేదా ఏ సొసైటీ నుంచైనా బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు.ఒకసారి యూరియాను బుక్ చేసుకున్న రైతు 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్ణీత గడువులో యూరియా తీసుకోకపోతే బుకింగ్ స్వయంచాలకంగా రద్దు అవుతుందని, మళ్లీ కొత్తగా బుక్ చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ యాప్‌లో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని రైతులు, కౌలు రైతులు కూడా యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. కౌలు రైతులు యజమాని పట్టాదారు పాస్‌బుక్ నంబర్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని, ఇందుకు సంబంధిత పట్టాదారు ఓటీపీ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఔట్‌లెట్ వద్ద వ్యవసాయ శాఖ తరఫున ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుందని, అవసరమైతే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) రైతులకు సహాయం చేస్తారని చెప్పారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యూరియాను సులభంగా కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారి సరిత కోరారు.

## ముదిగొండ నూతన సర్పంచ్‌కు మాజీ ఎంపీపీ హరిప్రసాద్ అభినందనలు

**ముదిగొండ ప్రభాతవార్త డిసెంబర్ 19:**

మండల కేంద్రమైన ముదిగొండలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన సిపిఎం నూతన సర్పంచ్ శ్రీ కట్టకూరి ఉపేంద్ర గారిని మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ గారు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు.ముదిగొండ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌కు ఆయన ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు



బంకా మల్లయ్య, పండ్రేగుపల్లి మాజీ సర్పంచ్ పాము సిల్వరాజు, వెంకటాపురం బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి షేక్ లాల్ సాబ్, నాగేశ్వరరావు నాయుడు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు సహాయం అందించిన జనం కోసం మనం

**అశ్వాపురం ప్రభాతవార్త డిసెంబర్ 19 :**

మండలంలోని కళ్యాణపురం గ్రామానికి చెందిన యడవల్లి రాజేష్,వెన్నెల దంపతుల కుమారుడు 3నెలల వయసుగల ఆశ్రయ్ కామెర్లు వచ్చి ఊపిరితిత్తుల లో ఇన్ఫెక్షన్ తో బాధ పడుతుంటే మణుగూరు హాస్పిటల్ లో పరీక్ష చేయించగా పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళారు. కూలీపనులు చేసుకునే వాళ్ళు హాస్పిటల్ ఖర్చులకు ఇబ్బంది పడుతున్నారని తెలిసి స్పందించిన మణుగూరు



పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు హైదరాబాద్ లోని హాస్పిటల్ కి వెళ్ళి కుటుంబ సభ్యులను కలిసి బాబు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని 20వేల రూపాయలను సహాయంగా అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వాసిరెడ్డి పవన్ కుమార్ , భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## చక్రం తిప్పిన చేతులే,పత్తి ఏరుతున్నాయి

- ఆటో డ్రైవర్ల బ్రతుకు చిద్రం
- మహాలక్ష్మితో మారిన తలరాత
- పత్తి కూలీలుగా మారిన ఆటో కార్మికులు
- ఆదాయం లేక,ఆకలి తీరక, తప్పని తిప్పలు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 19:**

ఆటో కార్మికుల జీవితం మూడు చక్రాల మీద సాఫీగా సాగిపోయేది.తెల్లారితే ఆటో స్టీరింగ్ పట్టి ఊరూరా తిరుగుతూ ప్రయాణికులను చేరవేస్తూ నాలుగు రాళ్ల సంపాదించుకునేవారు. కానీ నేడు ఆ పరిస్థితి తలకిందులైంది. అశ్వాపురం మండలంలోని ఆటో డ్రైవర్లు ఇప్పుడు రోడ్డు మీద కాకుండా పత్తి చేలల్లో కనిపిస్తున్నారు.స్టీరింగ్ పట్టిన చేతులే ఇప్పుడు కూలీలుగా మారి పత్తి ఏరుతున్నాయి.

### - బోణీ లేని బతుకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం మహిళలకు వరంగా మారినా, ఆటో డ్రైవర్ల పాలిట అది శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బస్టాండ్ల వద్ద, చౌరస్తాల్లో ఆటోల కోసం వేచి చూసే ప్రయాణికులు.. ఇప్పుడు ఉచిత బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూసినా కనీసం వంద రూపాయల బోణీ కూడా కావడం లేదని



డ్రైవర్లు వాపోతున్నారు. కిస్తీలు కట్టలేక,కడుపు నింపుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. చాలామంది ఫైనాన్స్‌లో ఆటోలు కొనుగోలు చేశారు. నెలకు కట్టాల్సిన కిస్తీలు ( ఈఎంఐ ) ఒకవైపు, రోజువారీ ఇంధన ఖర్చులు మరోవైపు భారంగా మారాయి. ఇంట్లో కుటుంబ పోషణ కూడా గగనమైపోవడంతో గత్యంతరం లేక అశ్వాపురం మండలంలోని పలువురు తమ ఆటోలను ఇంటి వద్దే నిలిపివేశారు. ప్రస్తుతం పత్తి కోతల సమయం కావడంతో, రోజువారీ కూలీగా మారి పత్తి చేలల్లో కష్టపడుతున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలి, రోజంతా ఆటో నడిపితే డీజిల్ ఖర్చులు కూడా రావడం లేదు. అందుకే పత్తి కూలీకి వెళ్తున్నాం. కనీసం రోజు చేతికి నగదు వస్తే ఇంట్లో కడుపు నిండుతుంది అని ఒక ఆటో డ్రైవర్ కన్నీటి పర్యంతమయ్యారు. తమకు ఎన్నికల హామీల్లో ప్రకటించినట్లు ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు చెల్లించాలని, లేదా తమను అసంఘటిత కార్మికులుగా గుర్తించి, ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని లేదా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## వినియోగదారే రారాజు...

**డిసెంబర్ 19. ప్రభాతవార్త ఎర్రుపాలెం:** దేశం లోని వినియోగదారులే రాజులు అని అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ జిల్లా కార్యదర్శి పార్థ సారధి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మీనవోలు శ్రీ భాస్కర టాలెంట్ స్కూల్ లో జరిగిన వినియోగదారులు అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నేటి కాలంలో ఈ కామర్స్ ద్వారా వివిధ రకాల ప్రొడక్ట్స్ ను ఆన్లైన్ లో ఆర్డర్ చేసినపుడు వచ్చే సమస్యల పరిష్కారానికి నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలియ చేశారు. అలాగే డబ్బు చెల్లించి మనం పొందే ప్రతీ వస్తువు లేదా సేవ ఇలాంటి వాటిలో మనకు ఏదైనా సమస్య ఎదురు అయితే ఆయా జిల్లా కేంద్రాల్లో ఉండే వినియోగదారుల ఫోరం లో తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. వినియోగదారులు మోస పోకుండా ముందు జాగ్రత్త పడటం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తితీబితి సంస్థ ద్వారా చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల బాధ్యులు బి సూర్యనారాయణ,వెంకటేశ్వరావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం, సేవా వికాసం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు హరిగీత పాల్గొన్నారు.



# ప్రభుత్వం మెచ్చిన జిల్లా ఏజెన్సీ ఆసుపత్రి సేవలు

**- ఏజెన్సీలో స్ఫూర్తిదాయక సేవలకు మంత్రి దామోదర కితాబు**

**- డిసిహెచ్ఎస్ డా.రవి బాబు, చర్ల ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ప్రశంస**



**కొత్తగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, సిబ్బంది చాలా అంకిత భావం తో మెరుగైన పనితీరు కనబరిచి, ఇతర జిల్లాలకి స్ఫూర్తి దాయకంగా సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా భద్రాద్రి జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల పనితీరు పై ప్రశంసలు కురిపించారు. డీ సి హెచ్ ఎస్ డా రవి బాబు తో పాటు చర్ల , మణుగూర్, భద్రాచలం, ఎల్లందు , అశ్వారావుపేట ఆసుపత్రుల సిబ్బంది ని సచివాలయానికి ఆహ్వానించి హెల్త్ సెక్రటరీ క్రిస్టినా తో కలిసి జ్ఞాపికలు అందించి అభినందనలు తెలియజేశారు. చర్ల లాంటి మారుమూల ప్రాంతంలో లో సైతం అందుబాటులో ఉన్న వసతులతో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, చర్ల స్ఫూర్తితో ఇతర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం ఇదే తరహా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకోనిరావడానికి తగిన చర్యలు తీసుకోవాలని



సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల చర్ల ఆసుపత్రిలో లో వైద్య సదుపాయాల పై జాతీయ పత్రికలో ప్రధాన శీర్షికల్లో ప్రచురించిన వార్తల ఆధారంగా మంత్రి భద్రాద్రి ఏజెన్సీ లోని ఆసుపత్రుల సేవలపై స్పందించారు. ఆసుపత్రుల సూపరింటెండ్లు వారి సిబ్బంది చాలా కష్టపడి నిబద్ధత తో పనిచేస్తున్నారని, జిల్లాలోని నలుమూలల ఆసుపత్రుల బాగా అభివృద్ధి చెందాయని, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ ఎన్నో సవాళ్లని ఎదుర్కొని జిల్లా లోని అన్ని ఆసుపత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించే దిశగా కృషి చేసి ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకి నమ్మకం కలిగేలా చేసిన జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి. రవి బాబు ని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజలను మెప్పించేవిధంగా మన పాలన సాగాలి...

**- నిస్వార్థమైన సేవ, పారదర్శక పాలన అందించాలి**

**- సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండా**


**- ఒంటరి పోరులో అనూహ్య విజయాలు**


**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ అజేయ శక్తిగా నిలిచిందని, అవాకులు చెవాకులు పేలిన వారి నోళ్లు ఒక్క సారిగా మూతపడ్డాయని, గెలిచిన సిపిఐ సర్పంచ్లు, వార్డు సభ్యులు నిస్వార్థంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, వార్డుసభ్యుల అభినందన సభ శుక్రవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన కూనంనేని మాట్లాడుతూ... గెలిచిన సిపిఐ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయితీల్లోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు. పోటా పోటీగా ఒంటరి పోరుకు దిగిన సిపిఐ జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్ స్థానాలను మంచి మెజార్టీతో గెలుచుకుందని, అదే విధంగా 57 ఉపసర్పంచ్ పదవులు దక్కించుకోగా, 432 వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీలను సైతం సిపిఐ ఖాతాలో పడ్డాయని తెలిపారు. తాము కాకలు తీరిని రాజకీయ పండితులం అని చెప్పుకునే వారి ప్రాంతాల్లో కూడా సిపిఐ దూసుకుపోయిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే సిపిఐకి అత్యధిక ఓట్లు పోలయ్యాయని చెప్పారు. ముగిసిన ఎన్నికల్లో సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కనీసం మద్దతు తెలపలేదని, కానీ సిపిఐ స్నేహధర్మాన్ని పాటిస్తూ గతంలో కాంగ్రెస్ సర్పంచ్లు ఉన్న స్థానాల్లో తాము పోటికి నిలుపలేదని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితూ దిగజారుడు రాజకీయాలు చేశారని, విలువలతో కూడుకున్న రాజకీయాలు, క్రమశిక్షణతో ఉన్న తాము తప్పిదాలకు తావివ్వలేదని చెప్పారు. కొందరు సిపిఐది ఏముందిలే, గత అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిపించాం, వాళ్లకు అంత సీన్ లేదంటూ అవాకులు చెవాకులు పేలారని, కానీ దిమ్మదిరిగే ఫలితాలు సొంత కావడంతో ఇప్పుడు వారు ఎక్కడున్నారో కూడా అంతు చిక్కడం లేదని యద్దేవా చేశారు. ఇప్పటికైనా మాటలు జారడం మానుకుని స్నేహ బంధాన్ని నిలుపుకుంటే మంచిదని హితవు పలికారు. త్వరలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ తర్వాత మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సిపిఐ దే పై చేయని, ఆ నాటి రాజకీయ పరిస్థితులు, ఆయా పార్టీల రాష్ట్ర పెద్దల నిర్ణయాల మేరకు కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ... గెలిచిన అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు కృంగిపోకుండా రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు మనోధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గసభ్యులు సలిగంటి శ్రీనివాస్, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, వి.పూర్ణచందర్ రావు, మున్నా లక్ష్మికుమారి, కే సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, ఎస్ డి సలీం, చంద్ర నరేంద్ర కుమార్, వాసిరెడ్డి మురళి, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కి సన్మానం...





**లక్షీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** క్షి మ్రదేవిపల్లి మండల కేంద్రమైన లక్షి మ్రదేవిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన తాటి అనిత, ఉపసర్పంచ్ పాంచనపరపు మహేష్ లకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి శాలువకప్పి ఘనంగా సన్మానం చేశారు. ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని నోరుతీపి చేసుకున్నారు. త్వరలో ప్రమాణస్వీకారం చేసుకొని, రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూనెం శ్రీనివాస్, గౌస్ పాషా, నున్న ధనుంజయ్, లోతువాగు 4వ వార్డు సభ్యులు పూణ్నె.వెంకటేష్, అఫ్సర్ ఖాన్, మాజీ సర్పంచ్ తాటి.పద్మ, మాజీ ఉప సర్పంచ్ నాగమణి, తూము శేషు కుమారి, తాటి. తిరుమలేష్, అనిల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జిల్లాలో కొనసాగుతున్న కుష్ఠు వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం

**- పరిశీలించిన డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్**



**కొత్తగూడెం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శుక్రవారం జరిగిన కుష్ఠు వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం యల్ సీ డీ సీ 2025 కార్యక్రమం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉల్వనూరు కేంద్రం పరిధిలోని బొల్లెరిగూడెం, రాంనగర్ ప్రాంతంలో జరుగుతున్న సర్వేను పరిశీలించి, సంతృప్తి వ్యక్త పరిచారు. స్వయంగా అనుమానిత కేసులను పరీక్షించి కుష్ఠు వ్యాధి గురించి వివరించారు. ఈ రెండు రోజుల సర్వేలో 1407 మంది ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. 60,360 ఇళ్లను ను సందర్శించి 2,14,474 మంది వ్యక్తులను పరీక్షించడం జరిగింది. వారిలో నుండి 510 మంది వ్యక్తులను అనుమానిత కేసులను నమోదు చేశారు. వారిలో 102మంది వ్యక్తులను పరీక్షలు చేసి కుష్ఠు రహిత వ్యక్తులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంను క్షుణంగా ప్రతి వ్యక్తి ని పరీక్షించాలని ఆశలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ , ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దేవేందర్ , డిపిఎంఒ లు మోహన్, కృష్ణ మూర్తి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**- జాతీయ లోక్ అదాలత్‌పై కోర్ట్ కానిస్టేబుల్స్‌తో సమీక్ష సమావేశం**



**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** డిసెంబర్ 21వ తారీకున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, కోర్టు కానిస్టేబుల్స్, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.



# యశోద హాస్పిటల్‌లో విజయవంతంగా అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ

**ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 19(ప్రభాతవార్త):**

హైదరాబాద్ నగరం యశోద హాస్పిటల్ డాక్టర్ అడ్వాన్స్డ్ రోబోటిక్ సర్జరీ ని విజవంతం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ సర్జికల్ ఆంకాలజీ అడ్వాన్స్డ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద మాట్లాడుతూ... ఖమ్మం పోలిశెట్టి గూడెం ప్రాంతానికి చెందిన రమేష్ వయసు 44 సంవత్సరాలు . గొంతు నొప్పితో మాట్లాడలేకపోవడం , మింగ లేకపోవడం జరిగింది . ఇలాంటి పరిస్థితుల్లో యశోద హాస్పిటల్ ను సంప్రదించగా ప్రొవాక్సి ప్రాస్టసిస్ ద్వారా పరీక్షి ంచగా పేషెంట్ రమేష్ కు గొంతు దగ్గర పెద్ద ట్యూమర్ వచ్చిందని దానిని స్వర పేటిక క్యాన్సర్ గా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు . ఇలాంటివి ప్రపంచంలో అరుదుగా వస్తాయని అన్నారు . వీటికి అరుదైన శాస్త్ర చికిత్స అందించవచ్చని తెలిపారు . కొత్త టెక్నాలజీని ఉపయోగించి కృత్రిమ స్వర పేటికను తయారు చేయవచ్చు . దానిని గొంతు స్వర పేటిక దగ్గర ఒక హోలు పెట్టి దాని ద్వారా ఈ కృత్రిమ స్వర పేటికను పంపించి ఇంపోర్టెడ్ తో సర్జరీ చేయడంవల్ల స్వరం వస్తుంది . ఆ తర్వాత కి తినవచ్చు , మాట్లాడవచ్చు . ఇది ఒక మిరాకిల్ గా భావించవచ్చు . చెడు అలవాటులకు దూరంగా ఉండాలి . క్యాన్సర్ కి చికిత్స ఉంది జీవన కాలం పొడిగించవచ్చు అని అన్నారు . గతంలో కోదాడ వాసి సతీష్ అనే పేషెంట్ కు నాలుక దగ్గర క్యాన్సర్ వచ్చింది . అతనికి నాలుగు సంవత్సరాల క్రితం నాలుక భాగం దగ్గర సర్జరీ సమయంలో అవసరమైన బాగానీ తొలగించి కొత్త ప్లాస్టిక్ సర్జరీ ద్వారా అతికించడం జరిగింది . ఇంకా రేడియేషన్ కూడా అయింది . అతను తినడం మాట్లాడడం చాలా బాగా



చేయగలుగుతున్నారు . యశోద హాస్పిటల్ లో రొమ్ము పునర్నిర్మాణం ( పునః నిర్మాణం ) , రోబోటిక్స్ , రేడియేషన్ థెరపీ , ఐఎంఆర్ఐ , ఎం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి థెరపీ , ఐ జి ఆర్ ఐ , మెడికల్ అంకాలజీ కీ యో థెరపీ లాంటివి అత్యుత్తమ అరుదైన శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . క్యాన్సర్ అవగాహన కొరకు వి యామ్ అన్ స్టాపబుల్ టుగెదర్ వి కెన్ అనే బుక్ ను ప్రింట్ చేయడం జరిగిందని , దీనిలో పేషెంట్ మోటివేషన్ స్టోరీలు , జనరల్ అవేర్ నెసి , ముందు జాగ్రత్తలు , న్యూట్రిషన్ , వివిధ రకాల పేషెంట్లకు ఉపయోగపడే విషయాలను రూపొందించడం జరిగిందని అన్నారు . ఈ బుక్ ను పేషెంట్ ఫ్యామిలీకి అందించారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ మరియు పేషెంట్ భార్య పాల్గొన్నారు .




## డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించిన కలెక్టర్

**ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా భాద్యతలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బాధ్యతలు స్వీకరించారు. గురువారం డిసిసి బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడంతో అధికారులు బ్యాంకు సిబ్బంది కలెక్టర్ కు సాదరంగా స్వాగతం పలికారు. సందర్భంగా కలెక్టర్ కు బ్యాంక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

**- అనాథ శవానికి అంత్యక్రియలు**

**ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త:**



బాలు చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం చాటుకుంది. ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో భిక్షాటన చేసే వృద్ధురాలు రోడ్డు వెంట మృతి చెందిందని స్థానికులుబాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలుకు శుక్రవారం సమాచారం ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ బృందం ఘటన స్థలానికి వెళ్లి వృద్ధురాలికి కుటింబికులు ఎవరు లేరని తెలుసుకుని ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్నేరు ప్రకాష్ నగర్ లో ఉన్న వైకుంత దామంలో ట్రస్ట్ సొంత ఖర్చులతో అనాథ శవానికి అంత్యయక్రియలు చేసి ఔదార్యం చాటుకున్నారు. అంత్యయక్రియలు జరిపిన వారిలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్. ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, గట్టి కొండ చుక్కయ్య, సీతారాములు, గురవయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25న "స్వరాజ్ మధుర స్వరాలు"

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఖమ్మం భక్త రామదాసు కలాక్షేత్రంలో"స్వరాజ్ మధుర స్వరాలు" శీర్షికన సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు జి.కుటుంబరావు తెలిపారు. 25 న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఖిపాడనా తెలుగు



పాట, పేరుతో గాన లహరి జరుగుతుందని సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రముఖ గాయకులచే స్వరాజ్ మధుర స్వరాల సినీ సంగీత విభావరి వుంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# గిరిజన మహిళలు ఆర్థికంగా సంపన్నులు కావాలి

**- ఇసుక ర్యాంపును ప్రారంభించిన ఐటీడీఏ**

**- పీఓ బీ.రాహుల్**

**చర్ల ప్రభాతవార్త :**





గిరిజన గ్రామాలలోని ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజన మహిళా సొసైటీలకే పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించినందున మధ్య దళారులను ఎవరిని దరిచేరకుండా సొంతంగా గిరిజన మహిళలే ఇసుక రాంపులు నడుపుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం చర్ల మండలంలోని గొమ్ముగూడెం గ్రామంలోని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గిరిజన మహిళలు నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపును సందర్శించి ఇసుకతోడే యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లను, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా మహిళలందరూ ఐకమత్యంగా ఉండి గోదావరిలో నుండి ఇసుక వెలికితీత మరియు నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించు కోవడానికి, తద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలని, ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఇసుక ర్యాంపులు సొంతంగా నిర్వహించుకునే గిరిజన మహిళలకు సాంకేతిక సహకారం మరియు ఆర్థిక సహకారం అందిస్తామని, పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇసుక సొసైటీ మహిళల పనితీరును చూసి మిగతా సొసైటీ మహిళలు ఇసుక ర్యాంపులు సమర్థవంతంగా నిర్వహించుకునేలా ఉండాలని, ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ సొసైటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నృత్యోత్సవంలో సర్వజ్ఞ విద్యార్థిని ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 19, ప్రభాతవార్త:**




ఖమ్మం పట్టణం, వీడిఓస్ కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థ సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థిని జి. మాన్వి అంతర్జాతీయ స్థాయిలో తన నృత్య ప్రతిభను చాటి, పట్టణానికి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని ఎన్ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో ప్రైడ్ ఇండియా కల్చరల్స్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్యోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాన్వి తన అద్భుతమైన కూచిపూడి నాట్య ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేసి, ప్రతిష్టాత్మకమైన మెరిట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాన్విని అభినందించి పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ , ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని మాన్వికి అభినందనలు తెలిపారు.

# సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**

సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి అని డీజీఎం( పర్సనల్) ఎస్. రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పర్సనల్ విభాగం సమీక్షా సమావేశాన్ని స్థానిక జీ ఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమం, పారదర్శకతపై దృష్టి సారించాలన్నారు. తొలుత 2020, 2021,2022, 2023, 2024 సంలో గైర్ హాజరు అయిన కార్మికుల ఛార్జిషీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీక్షి ంచారు. ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైర్ స్టేటుస్ ను సంబందిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15న వరకు పీకే ఓసీ, కేపీ యూజీ, ఎంఎన్జీ, కేసీ హెచ్ పీ, ఏరియా వర్క్ షాప్,ఏరియా హాస్పిటల్ మ ఇతర విభాగాలకు సంబందించిన కారుణ్య నియమకాలు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో క్లెయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు ఉద్యోగం విలువ తెలిసి వచ్చేల కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఉద్యోగుల ఐదవి విరమణ బెనిఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్. పెన్షన్, గ్రాట్యుటీ, అదే విధంగా హెచ్ బి.ఏల్.ఐ.ఆర్.ఎస్, సి.పి.ఆర్.ఎం.ఎస్. క్లైమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన



డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలన్నారు.కోర్ట్ కేసుల పురోగతి వివరాలు వెబ్సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్ డీ ఎఫ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ లలో కార్పొరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ తప్పని సరిగా ప్రతి ఉద్యోగికి కలిగి ఉండాలి అన్నారు. 2024 లో గైర్ హాజరు ఉద్యోగులకు అలాగే ఈ నెల 30 వరకు 150 లోపు దుస్తర్లు చేసిన ఉద్యోగులకు ప్రత్యే కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎల్, తిరుపతి, సీనియర్ పీవో సింగు శ్రీనివాస్ , రామేశ్వర రావు , వంశీ కృష్ణ, సాయి మోనిక, ఎం. నరసింహ రావు , మధు, ఎండి సాబుద్దీన్, సుభాని . అన్ని విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏటీసీని సందర్శించిన డీసీఎల్ విజయభాస్కర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఏటీసీ కేంద్రాన్ని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) కే. విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏటిఐలో ఉన్న కోర్సుల వివరాలు వాటికి సంబంధించిన యంత్ర పరికరాలను గురించి పూర్తిగా తెలుసుకున్నారు. ఇక్కడ విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ వివరాలను విద్యార్థుల సంఖ్య పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి అత్యాధునిక శిక్షణల వలన యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రానున్న కాలంలో యువత ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. సాధ్యమైనంత త్వరలో ఏటీసీ లోని పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తారు అన్నారు. ఈ



కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి, భద్రాచలం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏ ఏసు పాదం, ఇల్లందు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పీవీకే శర్మ, మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బిఎన్ రాజు లతోపాటు మణుగూరు ఐటిఐ ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**

మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామనికి చెందిన వార్డు సభ్యురాలు చింతలపూడి సీత భర్త చింతలపూడి కృష్ణారెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం బాధితున్ని కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పొట్ట కొట్టవద్దు

**- పని దినాల్ని కుదించవద్దు**

**- సిపిఎం నాయకులు దండి రాములు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**

మల్లెల మడుగు గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్చవద్దని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూకేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీరం చేస్తుందని ఉపాధి హామీ కూలీలందరూ ఏకమై బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంపై లక్షల మంది ఉపాధి హామీ కూలీలు లబ్ధి పొందుతున్నారని అది కేంద్ర ప్రభుత్వానికి నచ్చక పేదల పొట్ట కొట్టడానికి ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ చట్టం పేరు మారుస్తూ అదేవిధంగా దేశవ్యాప్తంగా 18 కోట్ల 30 లక్షల మంది ఉపాధి జాబ్ కార్డులను రద్దు చేస్తుందని ఆదేశాలు జారీ చేయడం జరిగినదని,దీనిపై ఉపాధి హామీ కూలీలందరూ దండయాత్రగా గ్రామపంచాయతీ ఆఫీసుల ముందు అదేవిధంగా మండల ఆఫీస్ ముందు కలెక్టర్ కలెక్టర్ ఆఫీస్ లను



నిర్బంధించి పేద ప్రజల నిరసన తెలియజేయాలని,ఉపాధి హామీ కూలీలందరూ బిజెపి ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కావాలని మన ఉపాధి హామీ చట్టాన్ని ఉపాధి కూలీల రక్షి ంచుకోవాలని లేకుంటే రాబోయే రోజుల్లో మళ్లీ తల్లిదండ్రులను పిల్లలను వదిలిపెట్టి వలసలు పోయే రోజులు వస్తాయని అది ఆలోచించి ఉపాధి హామీ కూలీలందరూ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు వ్యతిరేకంగా పనిచేసే ప్రతి ఒక్క కార్యక్రమానికి సిపిఎం పార్టీ వ్యతిరేకమని, ప్రజల పక్షాన కూలీల పక్షాన పోరాటాలకు సిద్ధమని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ చట్టాలను నిర్వీర్యపరిచే కార్యక్రమాలను ఉపసంహరించుకోవాలని లేకపోతే కూలీల అందరిని కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు.




## నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**



అశ్వాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తో ఎన్నికైన నూతన ప్రజా ప్రతినిధులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తోనూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సర్పంచ్ లను,ఉపసర్పంచ్ లను,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు విశ్వసనీయతతో పనిచేసి గ్రామ సమస్యల పట్ల శ్రమించాలని, ప్రజా శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండి ప్రజల కొరకు పని చేయాలని వారు కోరారు.ఎన్నికల్లో గెలుపుకోసం పనిచేసిన కార్యకర్తల శ్రమని గుర్తిస్తూ ఇది కార్యకర్తల విజయమని,కార్యకర్తల శ్రమతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలే మన అభ్యర్థులను గెలిపించాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు,బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకటరెడ్డి,బట్టా సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ నూతన సర్పంచులు ఇర్పా కవిత, కలివేటి సరిత,జిమ్మా ఝాన్సీ, కోర్సా కృష్ణ,ఎనిక ఉషారాణి, భూరెడ్డి స్వాతి,తెల్లం నాగమణి,మచ్చా నరసింహారావు,ఎట్టి నరేష్, బానోత్ సదర్ లాల్, సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, పోడియం పవన్, యెట్టి నరేష్, మరియు కోండ్రు అంజమ్మ మరియు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యుల తో పాటు మాదినేని రాంబాబు, కిలారు శేషగిరి, రాగం మల్లయ్య,మాదినేని సుబ్బారావు,సోడే వెంకటేశ్వర్లు,మానాది సైదులు, కుంజా భాస్కర్,శీరీ. ఖదీర్, తెల్లం వీరభద్రం ,ఏకాంబరం, సామా క్రిష్ణారెడ్డి, గొల్లపల్లి నరేష్, వెంకటాచారి, వేముల విజయ్, కోలా శశికాంత్, కందుల లక్ష్మణ్, ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసి సర్వేను పరిశీలించిన డాక్టర్ నిశాంత్ రావు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లెప్రసి సర్వే ను శుక్రవారం డాక్టర్ నిశాంత్ రావు పరిశీలించారు. అన్ని గ్రామాల్లో ఈ నెల 18 వ తేదీనుండి 31 వరకు 14 రోజుల పాటు ఈ లేప్రోసి సర్వే నిర్వహించబడుతుందన్నారు. రాగి రంగుమచ్చలు, స్పర్శ లేకుండుట ఉంటే అనుమానించి దగ్గర లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు పంపించాలని అన్నారు. సర్వే లో ఆశా కార్యకర్తలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా మడత వెంకట్ గౌడ్ నియామకం

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :



రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ నియామకమయ్యారు. శుక్రవారం స్థానిక సీతారామ సెంటర్లో గల ఎంత ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసినఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు, దండు సారయ్య, రామచందర్, రమేష్ గౌడ్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయరంగంలో రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేసే విధంగా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ లో కన్వీనర్ గా నియమించారని తెలిపారు. రాష్ట్రంలో బీసీ కులస్తులు ఎంతో వెనుకబడ్డారని, 42 శాతం రిజర్వేషన్ సాధించే దిశగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. పదవి ఉత్తర్వులు అందజేసిన రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇల్లందులో జరగనున్న బీసీ ఉద్యమ కార్యాచరణ సదస్సులో జాతీయ బీసీ సంఘాల చైర్మన్ గాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన మడత వెంకట్ గౌడ్ గారు గౌరవ ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెడమర్తి రవి గారు జిల్లా కన్వీనర్ సోమేశ్వర్ గౌడ్ గారు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొంటారు. అదేవిధంగా నేడు జరగబోయే మడత జన్మదిన వేడుకలకు అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రాజేందర్, ఎస్ డి జానీ, మున్ ఆఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు రామాలయంలో గీతా పఠన గురువుకు సన్మానం

ఇల్లందు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:





సత్యనారాయణ పురం రామాలయంలో రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పఠనం బోధించి, జిల్లా స్థాయి పోటీల్లో గెలుపు సాధించేలా తీర్చిదిద్దిన అర్చకుడు కోడూరి విశ్వనాథ్ శర్మకు ఆకాంక్షల వంటమైన సన్మానం లభించింది. భగవద్గీత ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు పురస్కారాన్ని అందజేశారు. ఖండేల్వాల్ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రాల్లో గాయత్రి పరివార్ ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవా సంస్థ అనేక సేవలందించి, ప్రభుత్వ కీలక పదవుల్లో బాధ్యతలు నిర్వహించి, విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన సేవలు చేస్తోందని పేర్కొన్నారు. సంఘసంస్కర్త, సామాజిక పర్యావరణవేత్త, స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా తన కొత్త ప్రయత్నాల గురించి కూడా చెప్పారు. సన్మానం పొందిన విశ్వనాథ్ శర్మ మాట్లాడుతూ, డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మార్గదర్శనంతో ఎంతోమంది విద్యార్థులు దేశవిదేశాల్లో ఉన్నత పదవుల్లో సేవలందిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల రాజేశ్వరరావు, కీర్తి ప్రసాద్, డి కే శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో మెగా రక్తదాన శిబిరం

- 110 మందికి పైగా రక్తదానం
- రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత
- ఎమ్మెల్యే కోరం కనకయ్య
- ఐటీడీఏ ద్వారా ఏరియా ఆస్పత్రి అభివృద్ధి పనులు..

ఇల్లందు, డిసెంబర్ 19 ,ప్రభాతవార్త:





ప్రాణాపాయం స్థితిలో ఉన్న వారికి మనం చేసే రక్తదానం ప్రాణదానం ఇస్తుందని, రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు పర్యవేక్షణలో శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉత్సాహంగా కదిలివచ్చిన దాతలుఈ శిబిరానికి పట్టణ ప్రజలతో పాటు మున్సిపల్ సిబ్బంది భారీగా తరలివచ్చారు. మొత్తం 110 మందికి పైగా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక ఆస్పత్రిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. త్వరలో ఆస్పత్రి అభివృద్ధి పనులుప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి మరియు అంబులెన్స్ సౌకర్యం గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యేతెలిపారు. దీనిపైసానుకూలంగా స్పందించిన మంత్రి, ఐటీడీఏ ద్వారా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ డాక్టర్ రామ్ నివాస్, వైద్యులు బన్సీ, శేఖర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ డిఈ మురళీ, ఆర్ఐ శ్రీనివాస్, మెప్మా సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సర్పంచులు పాయం లలిత, బానోతు శారద, నాయకులు అంకెపాక నవీన్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన, ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద దాడులు చెయ్యడమేనా : బిఆర్ఎస్

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :



ఇల్లందు మండల భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు, మాజీ వార్డు మెంబర్ నీలం రాజ శేఖర్ మీద కాంగ్రెస్ గుండాల దాడిని భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఖండించారు. ఈ మేరకు ఈరోజు జె.కె కాలనీ వద్ద గల భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ ,మండల నాయకులతో కలిసి సమావేశమై, అక్కడి నుండి బైక్ ర్యాలీ ద్వారా తెలంగాణ తల్లి చౌరస్తా వద్దకు చేరుకొని అక్కడి నుండి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఖాళీ నడకన ఇల్లందు పోలీస్ స్టేషన్ కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శీలం రమేష్ , ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక, పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజాక్షేత్రంలో ఓటు హక్కుతో గెలవాల్సింది పోయి కక్షపూరిత రాజకీయాలకు తెర లేపడం అనేది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని, మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 8వ వార్డు నందు భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేసినందుకు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన పదిమంది అభ్యర్థుల గెలుపు కొరకు పనిచేస్తూ అనుక్షణం ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల పోరాడుతున్న మా పార్టీ నాయకుడు నీలం రాజశేఖర్ గ మీద కాంగ్రెస్ పార్టీ గూండాలు ఇంటిపై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా మారనాయుధాలతో చంపడానికి యత్నిచ్చి, అడ్డువచ్చిన మహిళలను కూడా చూడకుండా ఇష్టం వచ్చిన రీతిలో కొడుతూ భయానక పరిస్థితులు కల్పించడం జరిగింది అని, ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులుగా ఉంటూ ప్రజలకు సుగమమైన, ఆదర్శవంతమైన పరిపాలన అందించాలి తప్ప, ఇలాంటి దాడుల వల్ల ప్రజలకు ఇచ్చే సందేశం ఏమిటి అని ప్రశ్నించారు. మా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను నాయకులను ఈ విధంగానే భౌతిక దాడులు చేస్తూ హింసకు గురి చేస్తే మాత్రం మా పార్టీ ఉద్యమంలో నుంచి పుట్టిన పార్టీ అని కొట్టాడటం కొత్తేమీ కాదు అని, కాంగ్రెస్ పార్టీ గుండాలను హెచ్చరించారు. ఇదేనా ప్రజలకు మీరు అందిస్తున్న ప్రజా పాలన, ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద దాడులు చేస్తూ రౌడీయిజాన్ని ప్రోత్సహించేలా ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని, మా పార్టీ నాయకుడు నీలం రాజశేఖర్ మీద విచక్షణ రహితంగా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై పోలీసు వారు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇది ఆరంభమే తప్ప అంతం కాదు అని ఇంతకు మించిన సైన్యంతో ఉవ్వెత్తున ఎగసిపడటంతోనే కాకుండా మా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులతో సహా కూడా స్టేషన్ ముందు బైఠాయించి న్యాయం కోసం పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దెవిలాల్ నాయక్, సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, ఇల్లందు పట్టణ సీనియర్ నాయకుడు 11వార్డు మాజీ కౌన్సిలర్ జే కే శీను, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జుబ్బార్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి శ్రీ, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఘాజి, మాజీ కౌన్సిలర్లు, కటకం పద్మావతి, కడగంచి పద్మ, పట్టణ ఉపాధ్యక్షురాలు, కడగండ్ల నారాయణమ్మ, ఇల్లందు మండల నాయకురాలు ఈసం రాజేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు పోషం, ఇల్లందు పట్టణ యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, ఎస్.కె చాంద్ పాషా, వంగ సునీల్, తోటకూర శ్రీకాంత్, మీరజాబేగ్ వార రమేష్, బోళ్ల గోపి, ఎస్ కే ఇమ్రాన్, ఇల్లందు పట్టణ నాయకులు ఎర్రవల్లి కృష్ణయ్య, సామల రవితేజ, రాచపల్లి శ్రీను, కడగంచి వీరస్వామి, సన రాజేష్, బాసాని రాములు, పరకపెల్లి రవి, ఇల్లందు మండల యువజన నాయకులు ములుగుండ్ల ఉపేందర్ రావు, గుదిబండ్ల శ్యామ్, చిన్నారి, ఈర్ల శ్రీకాంత్, ధర్మ, ఇల్లందు పట్టణ మహిళా నాయకురాలు మదర్ బి, మోనిక, బోపి భాగ్యలక్ష్మి శ్రీ, భవాని, ఇంద్ర నగర్ యూత్, బాలాజీ నగర్ యూత్, వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులు సమర్పించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్/దమ్మపేట, ప్రభాతవార్త:* అశ్వారావుపేట నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక



చొరవ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో నియోజకవర్గంలో ప్రజల వద్ద నుండి తీసుకున్న 130 సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుం టుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతీ కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉపశమనం పొందేలా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. వైద్య చికిత్స అవసరం ఉన్న ప్రతీ అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వం నుండి ఉచితంగా వైద్య సహాయం అందేలా కృషిచేస్తానని పేర్కొన్నారు.

## విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:* స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్లురాఘవరెడ్డి మెమోరియల్



టాలెంట్ టెస్ట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షకు అశ్వారావుపేట, దమ్మపేట, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల, సంక్షేమ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు వెల్ఫేర్ కమిటీ తరపున రూ.1 లక్ష రూపాయలు ఇవ్వనున్నారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో కళాశాల ప్రిన్సిపాల్ అల్లు అనిత, కో కన్వీనర్ అరవింద్, కొండలరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్, సంక్రాంతి నేపథ్యంలో దమ్మపేట మండల ప్రజలకు పోలీస్ హెచ్చరికలు

*దమ్మపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త:* రాబోయే నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ నేపథ్యంలో దమ్మపేట మండల ప్రజలకు పోలీస్‌లు పలు హెచ్చరికలు, సూచనలు చేశారు. పండుగల నేపథ్యంలో ఎవరైనా వారి యొక్క బంధువుల ఇళ్ళకు వెళ్తూ ఇంటికి తాళం వేసి వెళుతున్నట్లయితే అట్టి ఇళ్ల యొక్క సమాచారం పోలీస్ స్టేషన్‌లో తెలపాలని పేర్కొన్నారు. ఆ విధంగా తెలిపిన ఇళ్ళ వద్ద పాయింట్ బుక్ ఓపెన్ చేసి ఎటువంటి దొంగతనాలు, అవాంఛనీయ సంఘటన జరగకుండా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా సంక్రాంతి, నూతన సంవత్సర సందర్భంగా దమ్మపేట మండలంలో ఎవరూ కోడిపందాలు నిర్వహించడం కాని, పేకాట శిబిరాలు తదితర ఏ ఇతర జూద కార్యక్రమాలు నిర్వహించరాదని అన్నారు. ఇందులో భాగంగా ముందస్తుగా బైండోవర్ కేసులు కూడా చేయడం జరుగుతుందని కావున ప్రజలు గమనించి పోలీస్‌లకు సహకరించాలని, సూచనలు పాటించాలని పేర్కొన్నారు.

## పేట ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ సమయస్ఫూర్తి

### డయాలసిస్ లేకుండానే ప్రాణ రక్షణ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:* సాధారణంగా గడ్డిమందు సేవించిన రోగుల్లో కిడ్నీలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా క్రియాటినైన్ స్థాయిలు ప్రమాదకరంగా పెరగడం వైద్యుల ముందున్న ప్రధాన సవాలుగా మారుతుంది. ఇలాంటి సందర్భంలో చాలాచోట్ల డయాలసిస్ తప్పనిసరి అవుతుంది. అయితే స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఈనెల 10న మండలంలోని నారాయణపురంకు చెందిన నరదల రత్తాలు గడ్డిమందు సేవించి ప్రాణాపాయ స్థితిలో ఆమెను ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్ విజయ్ పరిస్థితిని పరిశీలించి రోగి శరీర పరిస్థితిని బట్టి డయాలసిస్ అవసరం లేకుండానే చికిత్స అందించే సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. సమయానుకూలంగా సరైన మందులు, ద్రవాల నియంత్రణ, నిరంతర పర్యవేక్షణతో చికిత్స కొనసాగించారు. ఫలితంగా రోగి శరీరంలో పెరిగిన క్రియాటినైన్ స్థాయిలు క్రమంగా తగ్గి సాధారణ స్థితికి చేరుకున్నాయి. అత్యవసరంగా డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి తలెత్తకుండానే ఆమె ప్రాణాలు దక్కడం వైద్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా డాక్టర్‌ను పలువురు ప్రశంసించారు.



## ఈనెల 21న మెగా లోక్ అదాలత్

*దమ్మపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త:* మండల కేంద్రం దమ్మపేట కోర్టులో ఈనెల 21వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. కావున ఇట్టి లోక్ అదాలత్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, యాక్సిడెంట్ కేసులు, చీటింగ్ కేసులు, కాంపౌండ్ కేసులు పరిష్కారం చేయనున్నారు. కావున దమ్మపేటమండల ప్రజలందరూ ఈ యొక్క మెగా లోక్ అదాలత్‌ను ఉపయోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలని తెలిపారు.

## వృద్ధుడు ఆత్మహత్య కేసు నమోదు

*దమ్మపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త:* గుర్తు తెలియని విషం సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామానికి చెందిన కుర్సం వీరస్వామి(80) కుటుంబ కలహాల నేపథ్యంలో విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకోగా గమనించిన కుటుంబీకులు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్ళగా పరిస్థితి విషమించి మరణించాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### మణి ముఖుర గోల్డ్ షాప్ సహకారంతో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

*సూర్యాపేట టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:* శ్రీ విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా అన్ని శుభాలు కలగాలని శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం అన్నదాన హాల్ లో సూర్యాపేట కు చెందిన మణి ముఖుర గోల్డ్ షాప్ సహకారంతో నూతన ఆంగ్ల సంవత్సరం 2026 క్యాలెండర్ ను కమిటీ సభ్యులు,భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత అమ్మవారు ప్రతి ఇంటిలో కొలువై ఉండాలని కోరుతూ చాలా ఏండ్ల తరువాత నూతన సంవత్సరం క్యాలెండర్ ప్రింట్ చేయించి భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ సహాయ కార్యదర్శులు యమా వెంకటేశ్వర్లు,దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ, తెడ్ల పల్లవి,శ్రీ సంతోషిమాత ప్రియ భక్తులు నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణల పల్లి నాగమణి, బ్రాహ్మండ్ల పల్లి శోభ,యమా విజయ లక్ష్మి కృ. ప్రొద్దుటూరు విజయలక్ష్మి కృ,తల్లాడ రమాదేవి, బచ్చు నీరజ, దాచేపల్లి కవిత,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.




## కష్టపడి గెలిచారు... ప్రజలలో మంచి పేరు సంపాదించండి....

### కొత్త సర్పంచ్ కు మంత్రి తుమ్మల సూచన

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త :* కష్టపడి గెలిచారు గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలని నూతన సర్పంచ్ గా ఎన్నికైన పగడాల రమాదేవి రాంబాబులను తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం గండుగులపల్లిలోని మంత్రి తుమ్మల నాగేశ్వర్ నివాసంలో దమ్మ పేట పంచాయితీ సర్పంచ్ పగడాల రమాదేవి, వార్డు సభ్యులు వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరావును మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంబోతు బాలాజీ, వార్డు సభ్యులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు మిమ్మలను నమ్మి ఎన్నికలలో గెలిపించారని వారి ఆకాంక్షకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి చేసి వారి మన్ననలు పొందాలన్నారు. ప్రజల ఆశీస్సులు పొందితే రాజకీయాలలో సుదీర్ఘకాలం మునగడ ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడొద్దని ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులకు ఎటువంటి సహాయం కావాలన్నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులు కల్పన లక్ష్యంగా పనిచేస్తుందని అభివృద్ధిలో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. సర్పంచ్ ఎన్నికలలో వ్యూహ ప్రతి వ్యూహాలలో విజయం నీదేనని పగడాల రాంబాబును ప్రత్యేకంగా శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కె.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, మాజీ సర్పంచులు అత్తులూరి వెంకట రామారావు, ఆంగోతు బాలాజీ, కొనకళ్ళ చక్రి, దేవయ్య, జెట్టి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించిన తాటి

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త :* అన్నపురెడ్డి పల్లి మండలం పెంటలం గ్రామపంచాయతీ సర్పంచ్ ,వార్డు సభ్యులను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అభినందించారు. శుక్రవారం మండల పరిధిలోని మందలపల్లిలోని తాటి వెంకటేశ్వర్లు నివాసంలో అన్నపురెడ్డిపల్లి మండలం పెంటలం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ , ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా తాటి వెంకటేశ్వర్లను కలిశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తేజవత్ శివ, మాజీ సర్పంచ్ సవలం ప్రకాష్ ,గుగులోత్ బాబురావు హరీష్ ధారావత్ బలరాం, బత్తుల వెంకన్న వాళ్ల కృష్ణయ్య, భూపతి నరసింహారావు, గౌర శ్రీను, మడకం సంపత్, శివాజీ, బొమ్మ కంటి నరసింహారావు, కారం వెంకన్న, నాగబాబు, కాసాని శ్రీను, గోవర్ధన్ ,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## గురుకుల సంక్షేమ అధికారి ఎండి. ముజాహిద్

కారేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రధానంగా విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని క్రీడలు జాతీయ సమైక్యతాభావాన్ని పెంపుతాయని జిల్లా మైనార్టీ గురుకుల సంక్షేమ అధికారి ఎండి. ముజాహిద్ అన్నారు.సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలో మూడు రోజులపాటు జరుగనున్న జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను శుక్రవారం ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. క్రీడల ప్రారంభోత్సవానికి ముందు జాతీయ పతకాన్ని ఆవిష్కరించి క్రీడల జ్యోతిని వెలిగించి,గాలిలోకి బెలూన్లను వదిలారు.అదేవిధంగా విద్యార్థినుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డి ఎండబ్ల్యూఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు అనేక క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవుతున్నార





అన్నారు. మైనారిటీ బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 13 పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకుల పాఠశాలలను స్థాపించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఇందులో చదివే వారికి నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని..ఇందుకోసం ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.1.35 లక్షలు చొప్పున ఖర్చు చేస్తున్నదన్నారు.దాంతో తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని కొని యాడారు.మూడు రోజులపాటు జరగనున్న ఈ క్రీడా పోటీలలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన 13 పాఠశాలల నుంచి 975 మంది విద్యార్థినులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.అండర్14,అండర్17 విభాగాల్లో పోటీలు ఉంటాయని వాలీబాల్,ఖోఖో, టెన్నికాయింట్,బాల్ బ్యాడ్మింటన్,అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల సంక్షేమ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ అధికారి శ్రీనివాస్,రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్(ఆర్ఎల్సి)అరుణ కుమారి,డిఎసి అఫ్రోజ్,ఉమ్మడి ఖమ్మం జిల్లాల మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు డి.సావిత్రి,వసుపులేటి శైలజ, సంగీత, గీత, అఖిల, నీత, బిపాషా,పరహిన,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# 25సంవత్సరాల నిరీక్షణకు తెర -భార్య సర్పంచ్ భర్త వార్డు మెంబర్

కారేపల్లి, డిసెంబర్ 19 : ప్రభాతవార్త



సంకల్పం బలంగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన ఓ గిరిజన కుటుంబం ఎట్టికేలకు 17వ తేదీన జరిగిన గ్రామపంచాయతీలో భార్య సర్పంచిగాను భర్త వార్డ్ మెంబర్ గా ఎన్నికయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాల నే లక్ష్యంతో గత 25 సంవత్సరాలుగా నాలుగు పర్యాయాలు ఎన్నికల్లో పోటీ చేయడం ఓడిపోవడం ఆ కుటుంబానికి పరిపాటయింది.ఇటీవల జరిగిన పంచాయతీఎన్నికల్లో ఆ కుటుంబం రెండున్నర దశాబ్దాల నిరీక్షణ ఫలించింది.ప్రజాసేవ పట్ల, గ్రామాభివృద్ధి పట్ల వారికి ఉన్న ప్రత్యేక శ్రద్ధ, అవకాశం వచ్చేంత వరకు ఓపిక పట్టి ఎదురుచూడటం వారికి కలిసి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం లోనే అత్యధిక 514 ఓట్ల మెజారిటీతో పేరుపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా బానోత్ పద్మావతి ఎన్నిక కాగా వార్డు సభ్యులుగా భానోత్ వీరభద్రం 156 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. గెలుపొందిన ఇరువురు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి కి నిరంతరం పాటుపడతామన్నారు. ప్రధానంగా పంచాయితీలో పంచాయితీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీల ఏర్పాటు చేస్తామన్నారు. పంచాయితీలో మంచినీటి పైపులైను అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే ఎంపీ నిధులతో నూతన పైపులైన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

# గ్రామాలను ప్రగతి పదంలో ముందుకు తీసుకెళ్లాలి.

## సర్పంచ్..ఉపసర్పంచుల కు అభినందన సభ

ఏన్కూరు,డిసెంబర్ 19, ప్రభాత వార్త

:మండలంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపు న పోటీ చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్..ఉపసర్పంచ్లు గ్రామాన్ని ప్రగతి పదములో ముందుకు తీసుకువెళ్ళాలని వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని సా యి దాగూర్ ఫంక్షన్ హాల్ నందు గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సా ధించిన నూతన సర్పంచులను..ఉప సర్పంచ్లను..వార్డు సభ్యుల అందరికీ మాలోతు రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలిపి..వారికి శాలువాలతో..పు ష్పగుచ్చాలతో సన్మానించారు.గెలిచిన పార్టీ అభ్యర్థులను అభినందిస్తూ భ విష్యత్తు కార్యాచరణ పై దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సర్పంచుల అ భినందన సభలో మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..గ్రామపంచా యతీ ఎన్నికలలో అత్యధిక శాతం స్థానాలు గెలుచుకొని కాంగ్రెస్ ప్రభంజనం సృష్టి స్తోందని..ఇద్దరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ..అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలు పెద్ద ఎత్తున దీవిస్తున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.గ్రామ సర్పంచ్ ఎన్నికలలో కాం గ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలవడం..ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని ఆయన అన్నారు.మండలంలో ఎక్కువ సర్పంచ్ పదవులను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకోవడం పట్ల ఆయన సం తృప్తి వ్యక్తం



చేశారు.నూతన సర్పంచులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటూ..గ్రామానికి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన కోరా రు.గ్రామాలలో మౌలిక వసతులు కల్పించే బాధ్యత సర్పంచులదేనని ఆయ న పేర్కొన్నారు.మూడు సంవత్సరాలలో గ్రామాలను అభివృద్ధి చేసి మంచి పే రు ప్రతిష్ఠ తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ అధి క స్థానాలను దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని..ఇది కార్యకర్తల్లో మనోబలాన్ని ఉత్సాహాన్ని..నింపిందని ఆయన అన్నారు.రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థులను కూడా మండల వ్యాప్తంగా అఖండ విజయ ము సాధించే దిశగా నూతన సర్పంచులు..కార్యకర్తలు కలిసికట్టుగా పని చే యాలని ఆయన సూచించారు.అదేవిధంగా మండలంలో నూతనంగా సర్పం చులుగా ఎన్నుకోబడ్డ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ..గ్రామాల అ భివృద్ధి కోసం నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ..నూతన పద్ధతులను ఆచరిస్తూ సమగ్ర గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఆయన సూచించారు. ఆ యా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఎవరు సర్పంచ్ లుగా గెలిచిన ప్రభుత్వం తరఫున చేస్తామని..అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.గ్రామ పంచా యతీ ఎన్నికల విజయంలో కార్యకర్తల కృషి అభినందనీయమన్నారు. పంచా యతీ ఎన్నికలలో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారని పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి డోకా లేదన్నారు.నూతనంగా ఎంపికైన సర్పంచు లు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.ప్ర జల ఆశీర్వాదంతో గెలుపొందిన సర్పంచులు మంచి పాలన అందిస్తూ..గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఆయన సూచించారు.నియో జకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృ షి చేస్తానని ఆయన తెలిపారు.ఇవి రెండేళ్ల ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన తీ ర్పుని ఆయన అన్నారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా పంచాయతీ ఎన్నిక లు పూర్తి చేసిన అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ,మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్, వైరా మార్కెట్ చైర్మన్ బొళ్ల గంగారావు,ఎక్స్ ఆత్మ చైర్మన్ కొసూరి శ్రీనివాస్,గుమ్మా రోశయ్య,మండల మ హిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, కాంగ్రెస్ యూత్ మండల అధ్య క్షులు నిమ్మల నాగేశ్వరరావు,భూక్యా లాలూ నాయక్,మేడా ధర్మారావు,ము ళ్ళపాటి సీతారామయ్య,రామారావు, గ్రామపంచాయతీల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు, మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి ఎజెండా సర్పంచ్ వరలక్ష్మి రాజు

కారేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త



గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనతోపాటు పంచాయతీ అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తాననిసింగరేణి మండలం ఉసిరికాయలపల్లి సర్పంచ్ గా ఎన్నికైన గుగులోత్ వరలక్ష్మి రాజు, అన్నారు. ఉసిరికాయలపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉసిరికాయల పల్లి గ్రామం నుండి శాంతినగర్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు బీటీ రోడ్డు ఏర్పాటుతోపాటు పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా పనిచేస్తానన్నారు. పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ ఏర్పాటుతో పాటు తాగునీరు విద్యుత్ సౌకర్యం ఉండేలా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

# యూరియా ఆన్ లైన్ బుకింగ్ పై రైతులకు అవగాహన

వైరా టౌన్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త)

రైతులు ఇక పై తమకు కావలసిన యూరియా ను యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని జిల్లా వ్య వసాయ ధికారి ధనసరి పుల్లయ్య స్పష్టం చేశారు.శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం, నారపనేనిపల్లి గ్రామాలలో యాప్




వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు . రైతులందరూ ఫోన్ లో ఫెర్టిలైజర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని రైతు యొక్క ఫోన్ నెంబర్ ద్వారా యూరియా చేసుకోవాలని,బుక్ చేసిన 24 గంటల్లో యూరియా తీసుకోవాలని అలా తీసుకోనియెడల మరలా బుక్ చేసుకోవాల్సి వస్తుందని డి ఏ ఓ పుల్లయ్య వివరించారు. దీనిలో పట్టాదా రు లు,కౌలు రైతులు, రోఫర్ పట్టాదారు లు,నాన్ డిజిటల్లీ సైన్ పట్టాదారు లు ఎవరైనా యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ తెలుగు, ఇంగ్లీషు భాషల్లో మీ ఇష్టం వచ్చిన దానిని ఎంచుకుని బుక్ చేయవచ్చని అన్నారు. జిల్లాలో ఏ రిటైల్ షాపు లో అయినా యూరియా బుక్ చేయవచ్చని,క్యూలైన్లో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్ద నుండే యూరియా బుక్ చేసుకునే విధంగా యాప్ ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయాధికారి మయాన్నుంజాఖాన్,ఏ ఈ ఓలు కీర్తి,మేడా రాజేష్, రైతులు కొల్లి శ్రీనివా సరావు, చింతనిప్పు మురళీధర్, మేడిశెట్టి కృష్ణ,కొల్లి నరసింహారావు, గార పాటి గోపాలరావు,గాలి శ్రీనివాసరావు,బొల్లినేని వెంకటేశ్వరరావు, మాదపాటి చంద్రశేఖర్,శీలం లక్ష్మారెడ్డి, శీలం రామ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## స్థానికంలో కాంగ్రెస్ పై చెయ్యి


**- ప్రజా పాలనలకే ప్రజల మద్దతు**

**- నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే**

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**



స్థానిక గ్రామపంచాయితీ ఎన్నికల్లో ప్రజా పాలనకే ప్రజల మద్దతు దక్కిందని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. స్థానిక ఎన్నికల సమరంలో కాంగ్రెస్ దే పైచే అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్లో గల జీవీఆర్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసికాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ప్రజాప్రతినిధుల అభినందన సభకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక పంచాయతీ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు స్పష్టమైన తీర్పు



ఇచ్చి అఖండ విజయాన్ని అందించారన్నారు. ప్రజల మధ్య తిరుగుతూ, ప్రతి ఇంటి సమస్యను వింటూ, పార్టీ గెలుపు కోసం శ్రమించిన మండల నాయకత్వానికి, కార్యకర్తలకు, అభ్యర్థులకు అభినందనలను తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన భాద్యతను సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్గా ఎన్నికైన ప్రతి ఒక్కరూ వారి అభివృద్ధే లక్ష ్యంగా పెట్టుకుని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికీ చేరేలా పనిచేయాలన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అమలు చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మద్దతూ ఇస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని ప్రజా సమస్యలు పరిష్కరించే పార్టీ అని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమగ్ర అభివృద్ధి సాధించడమే మా లక్ష ్యం అని మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుండేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు మనోజ్, సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, కస్తూరి లింగయ్య పడిగా నాగయ్య, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు మదర్ సాహిబ్ తోలెం కల్యాణి కొర్స ఆనంద్, టీడీపీ నాయకులు తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## గ్రామాలు అభివృద్ధి చేసిమంచి పేరు తెచ్చుకోండి....

**- కొత్త సర్పంచుల్ని సన్మానించిన మంత్రి తుమ్మల**



**సత్తుపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

ఈనెల 17వ తారీఖున జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ వార్డ్ నెంబర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయ కేతనం ఎగరవేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లా ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లి మండలంలోని పలువురు నూతన సర్పంచులను రాష్ట్ర వ్యవసాయ సహకార జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వద్దకు వెళ్లి ఆయన ఆశీస్సులు పొందారు. మంత్రి తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లి లోని ఆయన స్వగృహానికి నూతన సర్పంచులు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సర్పంచులను మంత్రి తుమ్మల స్వాగతం పలికి అందర్నీ పేరుపేరునా పలకరించి శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి స్వీట్స్ తినిపించారు. సర్పంచిపదవి కాలం ఐదేళ్లలో మీ గ్రామాల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రగతి పదం వైపు గ్రామపంచాయతీలని నడిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సర్పంచులకు హితు వు పలికారు. ప్రభుత్వపరంగా మీకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మల సర్పంచ్లకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన సర్పంచ్ లలో గంగారం సర్పంచ్ కాకర్ల రేవతి శేషగిరి, కిష్టారం సర్పంచ్ నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు, ఉప సర్పంచ్ శిలం నాగరాణి, పాకల గూడెం సర్పంచ్ ధారావత్ సునీత కృష్ణ, రామ గోవిందపురం సర్పంచ్ మందపాటి మోనిక రెడ్డి, సదా శివుని పాలెం సర్పంచి చాట్ల దుర్గ, గౌరి గూడెం సర్పంచ్ తోటకూర అనూష, రామానగరం సర్పంచ్ ఒంటెద్దు వెంకటమ్మ, కొత్తూరు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, రుద్రాక్ష పల్లి సర్పంచ్ పాయం నాగేంద్రబాబు, మండలానికి చెంది న పలువురు సర్పంచులు తోపాటు, ఏంసూరు మండలానికి చెందిన పలువురు సర్పంచులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. మంత్రిని కలిసిన వారిలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, నరుకుల్ల అప్పారావు, వినుకొండ కృష్ణ, తదితరులు ఉన్నారు.



## పిడికిలి ఎత్తాలి హక్కులు సాధించుకోవాలి

**- సింగరేణి బాబు కోసం కొట్లాడాలి**

**- మీ సంక్షేమమే జాగృతి ధ్యేయం**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 19:**

సింగరేణి సంస్థ భవిష్యత్ కు ప్రమాదం ఏర్పడిందని, సింగరేణి బాగుండాలంటే కోట్లాడాలని, హక్కుల సాధించుకునేందుకు అందరం పిడికిలి ఎత్తాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆమె శుక్రవారం జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఏరియాలో పర్యటించారు. అనంతరం ఆమె పీకే ఓసీ2 వద్ద గేట్ మీటింగ్ లో మాట్లాడుతూ మణుగూరు మనుగడను దెబ్బతీసేలా సింగరేణి ఓ సి పి2 ఎక్స్ టెన్షన్ మైన్ నీ ప్రైవేటు పరం చేసి వేల మందిభవిష్యత్తు ను అంధకారం చేయొద్దన్నారు. పీకే ఓసీ2 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్టు ను సింగరేణి సంస్థ నే నడపాలి అని అన్నారు. సింగరేణి కార్మికుల పక్షాన హెచ్ఎంఎస్ యూనియన్, తెలంగాణ జాగృతి పోరాడుతుందన్నారు. మణుగూరు మనుగడను దెబ్బ తీసే విధంగా పీకే ఓసీ2 ఎక్స్ టెన్షన్ మైన్ ను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ మైన్ మీదనే మణుగూరు ప్రజానీకం ఆధారపడి ఉందని అన్నారు. మైన్ ను ప్రైవేట్ పరం చేస్తే మణుగూరు కు మనుగడ లేని పరిస్థితి వస్తుందన్నారు. సింగరేణి సీఎండీ నే మణుగూరు ఏరియాలో మూడేళ్లలో మైన్స్ క్లోజ్ అవుతాయని చెప్పాడని, దీంతో మణుగూరు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. సింగరేణి కార్మికులకు బుక్కెడు బువ్వ పెట్టే సింగరేణిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడితే ఊరుకునేదే లేదన్నారు. ఈమైన్ ను మాత్రం ప్రైవేట్ పరం చేయవద్దని మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి అడ్డుకుంటామని ప్రైవేట్ కంపెనీలు మణుగూరు ఏరియాలో అడుగుపెట్టొద్దన్నారు. సింగరేణి కార్మికుల వల్లనే తెలంగాణ వచ్చిందని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలను కెసిఆర్ ఇచ్చారని ఇప్పుడున్న ప్రభుత్వానికి డిపెండెంట్ కొనసాగించే ఆలోచన లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ గా మెడికల్ బోర్డు పెట్టాలన్నారు. సీఎం ఆటలాడుకునేందుకు రూపాయలు 10 కోట్లు ఖర్చు పెట్టారని సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు సింగరేణి సెలబ్రేషన్స్ చేసుకునేందుకు డబ్బులు ఇవ్వలేదు అన్నారు. అన్ని ఏరియాలలో హాస్పిటల్స్, స్కూల్స్ ను బాగు చేయాలన్నారు. రెండేళ్లలో గుర్తింపు సంఘం తో పాటు ఐఎన్టియుసి సింగరేణి కార్మికులకు ఏమి



చేయలేదన్నారు. మీ సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి హెచ్ఎంఎస్ యూనియన్ కలిసి పనిచేస్తుందని అన్నారు. జీతంపై ఇన్ కం ట్యాక్స్, డిపెండెంట్ ఉద్యోగాలు, అలియాస్ అంశాలపై కార్మికుల పక్షాన హెచ్ఎంఎస్, జాగృతి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జెబీబీసీఐ సభ్యులు రియాజ్ అహ్మద్, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీలత, బ్రాంచ్ సెక్రటరీ ధరిషా రమేశ్, సెంట్రల్ నాయకులు రకీబ్, సెంట్రల్ నాయకులు సంజీవ్ కుమార్, సయ్యద్ షబ్బీర్ పాషా, తెలంగాణ జాగృతి రాష్ట్ర, జిల్లా నాయకులు నవీనా చారి, సుందర్, పూర్ణ, వీరన్న, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**- వలస ఆదివాసి గ్రామాన్ని సందర్శించిన కల్వకుంట్ల కవిత**

జాగృతి తరఫున ఆదివాసీలను ఆదుకుంటామని, సమస్యలను ప్రభుత్వం, సింగరేణి సంస్థ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆమె శుక్రవారం తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండలంలోని పెద్దపల్లి వలస ఆదివాసీ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఓపెన్ కాస్ట్ లో నిర్వాసితులైన గొత్తికోయ గూడాన్ని ఎవరు పట్టించుకోవటం లేదు అన్నారు. గూడానికి కనీసం రోడ్డు, కరెంట్, తాగునీటి సౌకర్యం, స్కూల్ కూడా లేకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

**- కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్**




**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

ఈనెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ గారు విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడి**

*నేలకొండపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

సహకార సంఘం ద్వారా అందజేస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం



అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు పాసు పుస్తకాల ద్వారా రైతులకు ఆయన యూరియ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శీను, సభ్యులు విజయభాస్కర్, తిరపయ్య, బాలాజీ, నాగేశ్వరరావు, శీను, సామేలు, వెంకటమ్మ, సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లికార్జున్, గ్రామ రైతు బంధు మాజీ కన్వీనర్ వీరారెడ్డి, సొసైటీ సీఈవో ఏ.నాగేశ్వరరావు, సిబ్బంది రాంబాబు, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## ప్రజల మనసు గెలుచుకున్న సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి

**మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మినీ సన్మానించిన కొత్తకొత్తూరు గ్రామ బిఆర్ఎస్ మహిళలు**

*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రజల మనసు గెలుచుకున్న నిస్వార్థ సేవ నాయకురాలు సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి  మ్మ అని కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళలు ఘనంగా కొనియాడారు. ఈనెల 14న జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా శీలం వెంకటలక్ష్మి  మ్మ గెలుపొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లి నందు సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి  మ్మకి వారు



శాలువా కప్పి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా శీలం వెంకటలక్ష్మి  మ్మ గెలుపొందడం పట్ల వారు అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు ధరావత్ సక్కుబాయి, గుగులోతు వీరమ్మ, పగిడిమర్రి ప్రత్యూష, కొత్త ధనలక్ష్మి  మ్మ, శత్రి రాధిక, సత్యవతి, కొండూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిషత్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలి.

*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

త్వరలో జరగనున్న మండల పరిషత్, జడ్పీటీసీ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కాశిబోయిన అయోధ్య కోరారు. శుక్రవారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాశిబోయిన అయోధ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టులు అనేక పంచాయతీలలో జెండా



ఎగురవేశారని అన్నారు. అదే విధంగా కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని పేర్కొన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో మరిన్ని స్థానాలలో విజయం సాధించేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు, అందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి

## యూరియా బుకింగ్ యాప్ పట్ల రైతులకు అవగాహ

### గ్రామాలలో రైతులకు వివరించిన ఏవో వాణి

*కూసుమంచి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త) :*

యూరియా బుకింగ్ యాప్ పట్ల మండలంలోని రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని నేలపట్ల, పెరికసింగారం గ్రామాలలో రైతులకు యాప్ పనివిధానంపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ..సోమవారం నుండి అన్ని ఎరువుల దుకాణాలలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరుగుతాయని, రైతులు ఆండ్రాయిడ్ మొబైల్లో గూగుల్ ప్లే స్టోర్ లో



యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, మండలంలో యూరియా అందుబాటులో ఉన్న దుకాణాల ద్వారా బుక్ చేసుకుని యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వారు వేసిన పంటను బట్టి ఎకరాకు సరిపడ మోతాదు ద్వారా యూరియా అందించబడుతుందని, ఎకరం లోపు రైతులకు ఒకేసారి ఇవ్వబడుతుందని, ఐదు ఎకరాల లోపు రైతులకు రెండు దఫాలలో యూరియా అందించబడుతుందన్నారు. 5 నుండి 20 ఎకరాలలో రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల పైబడిన రైతులకు నాలుగు దఫాలలో యూరియా అందించబడుతుందని, ప్రతి దఫాకు 15 రోజుల వ్యవధి ఉంటుందని తెలియజేశారు. ఏదైనా కారణం వల్ల రైతులు యూరియా బుక్ చేసుకున్న 24 గంటల్లోపు యూరియా తీసుకోనట్లయితే వారి బుకింగ్ క్యాన్సిల్ అవుతుందని, మరల వారు 24 గంటల తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగ విషయంలో రైతులు ఎటువంటి ఇబ్బంది పడనవసరం లేదని, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతులకు యూరియా బుకింగ్ లో సహాయపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం, వంశీ, నవీన్, రవికుమార్, రవీందర్, సౌమ్య, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు. అనంతరం ఇదే కార్యక్రమాన్ని మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నాయకన్ గూడెం, కిష్టాపురం, పాలేరు, చేగొమ్మ, జీళ్ళచెరువు, పోచారం గ్రామాలలో నిర్వహించినట్లు ఏవో తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు రాముకు పరామర్శ

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

*కూసుమంచి, డిసెంబర్ 19 (ప్రభాతవార్త) :*

మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతం గా పూర్తి చేసుకొని, కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న వెలుగు దినపత్రిక విలేకరి అంతోటి రాము ను శుక్రవారం బీజేపీ జిల్లా నాయకుడు, 8వవార్డు మెంబర్ గుండా ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాము త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి  ంచారు. అదేవిధంగా ఇటీవల 8వ వార్డు నుంచి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న క్రమంలో ఎన్నికల సంబధిత విషయాలు, వార్డు సంబధిత సమస్యలు, కూసుమంచి పట్టణం సమస్యలు, పరిష్కార మార్గాలు చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామళ్ల కోటి, అడపా శివ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.






## గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేయండి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ షేక్. ఇమామ్ సాహెబ్ వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ షేక్.ఇమామ్ సాహెబ్ వెల్లడించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అనాసాగరం గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ ల నూతన పాలకవర్గాన్ని శుక్రవారం అనాసాగరం గ్రామం నందుఆయన



శాలువలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ ఆయన స్వీట్ పంపిణీ చేశారు. అనాసాగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు, ఉప సర్పంచ్ షేక్. మదార్ సాహెబ్, వార్డు సభ్యులు వంగూరు మోనిక, కోడి నాగమణి, నోముల సైదమ్మ, ఎడ్ల తిరుపతిరావు, బొడ్డు మధు, బొడ్డు నాగమణి, నాగార్జున, రాయపాటి సిద్దులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నాచేపల్లి సాగునీటి సంఘం మాజీ డైరెక్టర్ గుడవర్తి నాగేశ్వరరావు, అనాసాగరం గ్రామ కాంగ్రెస్ నాయకుడు. తుమ్మలపల్లి వెంకటనారాయణ, నోముల వెంకటనారాయణ, అనాసాగరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావు, పలువురు సిపిఎం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శ కమ్యూనిస్టుల పోరాట చరిత్ర తెలియాలి.!

**రావూరి బుచ్చి రామయ్య ఆళ్ల సీతారామయ్య వర్ధంతి వేడుకలు..**

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, భాగం హేమంతరావు, మోలానా...**

*తిరుమలయపాలెం,డిసెంబర్ 19(ప్రభాత వార్త)*

భావితరాలకు ఆదర్శ కమ్యూనిస్టుల పోరాట చరిత్ర తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశంలో!!!కేవలం కమ్యూనిస్టులే పేదల కోసం పోరాటం చేసి వారి హక్కులను కాపాడారు అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. రావూరి బుచ్చిరామయ్య, ఆళ్ల సీతారామయ్య, మద్దినేని వీరభద్రం, వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ జెండాను ఆవిష్కరించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో కమ్యూనిస్టులే పేద ప్రజల కోసం పోరాడి తమ హక్కులను కాపాడారు అని ఆదర్శ కమ్యూనిస్టుల పోరాట చరిత్ర భావితరాలకు తెలియవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో బిజెపి మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని భారతదేశంలో బడా పారిశ్రామిక వ్యక్తులకు భారతదేశ సంపద దోచిపెడుతుందని దేశంలోనే అతి ముఖ్యమైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి కార్మికులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా ఇబ్బందుల గురిచేస్తుందని రైతులకు యూరియా సరైన సమయానికి అందించకుండా ఎన్నో ఇబ్బందులు గురిచేసిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి ప్రజలే చెప్తారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి



వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మహమ్మద్ మోలానా, మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కెనాల్ పనులపై ప్రత్యేక దృష్టి

**షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రోప్ వే నిర్మాణ పనులు నాణ్యతతో డిసెంబర్ 2026 నాటికి పూర్తి**

**నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి**

**మంచుకొండ కింద 29 చెరువులు సాగునీరు**

**అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల**



**ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షి ంచారు. అనంతరం సమావేశం లో ఆయన మాట్లాడారు. ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హోటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యూనల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు. శిల్పారామం నిర్మాణానికి 5 ఎకరాల 2 గుంటల భూమి కేటాయించామని అన్నారు. పార్క్ స్థలంలో 22 గుంటల భూమి గేట్ ఏర్పాటు అవసరం ఉందని, దీనికి ప్రత్యామ్నాయ భూ కేటాయింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి. భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజి 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజ్ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వృధా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, షెడ్ల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్ చుట్టు ఆక్రమణలను తొలగించి ప్రజలకు పరిహారం అందేలా చూడాలని అన్నారు. అకాల వర్షం కురిసిన మిర్చి బస్తాలు తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రఘునాథపాలెంలో చేపట్టిన స్వామి నారాయణ విద్యాసంస్థలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని మంత్రి కోరారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూములకు ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, పర్యాటక ప్రాంతంగా రోజుకు కొన్ని వేల మంది ఖిల్లాను సందర్శిస్తారని, కేబుల్ స్ట్రెంత్, బేస్మెంట్ దృఢంగా ఉండాలని, పనులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి బిల్లులు సమర్పించిన 24 గంటల వ్యవధిలో క్లియర్ చేస్తున్నామని, నిధుల కొరత లేనందున ఏజెన్సీలో నిర్మాణ పనులను నాణ్యతతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాత ఆగమాగం.. కుదేలైన రైతు

**పూర్తిగా తగ్గిన దిగుబడి**

**పెట్టుబడులు కూడా రాని వైనం**

**బోనస్ పైసలపైనే ఆశ**



**అశ్వాపురం, ప్రభాతవార్త**

మునుపెన్నడూ లేని విధంగా ఈసారి ఖరీఫ్ సీజన్ లో వరి సాగు చేసిన రైతులు పూర్తిగా తగ్గిన దిగుబడులతో పెట్టుబడులు కూడా రాక కుదేలైనారు. కోటి ఆశలతో ఖరీఫ్ లో వరి సాగు చేసి హార్వెస్టర్లతో పంట నూర్పిడి చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కాటాలు వేయగా వచ్చిన దిగుబడిని చూసి లబోదిబోమంటున్నారు. ఈసారి ఖరీఫ్ లో ఎక్కువగా సన్న రకం ధాన్యాన్ని రైతులు సాగు చేశారు. ఆరుగాలం కష్టపడి ఇష్టంతో వ్యవసాయం చేసి నేడు కష్టాల పాలవుతున్నారు. దొడ్డు రకం ధాన్యం ఎకరానికి గరిష్టంగా20 క్వింటాలు దాటలేదు అలాగే సన్న రకాలు సాగు చేస్తున్నటువంటి రైతులకు ఎకరానికి గరిష్టంగా 17 క్వింటాలు మించి దిగుబడి రాలేదు. పెరిగిన ధరల దృష్ట్యా పెట్టుబడులు కూడా రాక చేతిలో చిల్లిగవ్వ మిగలకుండా నేడు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో దొడ్డు రకం ధాన్యం ఎకరానికి 28 క్వింటాల వరకు సన్న రకాలు 25 క్వింటాల వరకు దిగుబడి వచ్చేది. పెరిగిన పెట్టుబడులు తగ్గిన దిగుబడితో నేడు రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. అశ్వాపురం మండలంలో మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం, నెల్లిపాక బంజర, ఆనందపురం చింతిర్యాల, అమ్మగారిపల్లి కుమ్మరిగూడెం, జగ్గారం తదితర గ్రామాల్లో ప్రధానంగా సాగు చేసే ప్రధాన పంట వరి. ఈ వరి పంట సాగు చేసిన రైతులు ఈ సంవత్సరం ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడడంతో పంటకు పెట్టిన పెట్టుబడులు రాక, బ్యాంకుల వద్ద తెచ్చిన రుణాలు కట్టలేక చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించటంతో ఎక్కువ శాతం రైతులు సన్న రకాలు సాగు చేస్తే తక్కువ దిగుబడి వస్తున్నా బోనస్ వస్తుందన్న ఆశతో మండలంలో అధిక విస్తీర్ణంలో సన్న రకాల వడ్లను సాగు చేశారు. ఈ సన్నరకాల్లో ఈ సంవత్సరం ఏర్పడ్డ ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఒకటి రెండు రకాల వంగడాలు మాత్రమే ఈ మాత్రం దిగుబడిని ఇచ్చాయి. మిగిలిన రకాల వంగడాలు సాగు చేసిన రైతులకు కనీస స్థాయిలో కూడా దిగుబడి రాలేదు. ప్రభుత్వం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తుండగా దొడ్డు వడ్ల కూడా వర్తింప చేస్తేనే మా కుటుంబాలు బాగుపడ తాయని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇదే క్రమంలో గత రబీ సీజన్లో సన్నరకాల ధాన్యం సాగు చేసిన రైతులకు ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పైసలు పడలేదని, వాటిని కూడా ఇప్పుడు తమ ఖాతాలలో వేసి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# రాంరెడ్డిపల్లిలో వివాదాస్పద ఉపసర్పంచ్ ఎన్నిక

## ఆర్ఓ మోసపూరితంగా సంతకాలు వాడుకున్నాడని 8 మంది వార్డు సభ్యుల ఆరోపణ

**మర్రిగూడ డిసెంబర్ 19ప్రభాత వా**

ర్తాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికలు సక్రమంగా జరగలేదని, మోసపూరితంగా ఎన్నికను పూర్తి చేశారని ఎనిమిది మంది వార్డు సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఉపసర్పంచ్ ఎన్నికను రద్దు చేసి, అందరి వార్డు సభ్యుల సమక్షంలో మళ్లీ ఎన్నిక నిర్వహించాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో మొత్తం 10 మంది వార్డు సభ్యులు గెలుపొందగా, అందులో 8 మంది వార్డు సభ్యుల మద్దతు లేకుండానే మొదటి వార్డుకు చెందిన పొగాకు పెద్ద సైదులును ఉపసర్పంచ్‌గా ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు. ఈ ఎన్నిక ప్రక్రియలో ఆర్ఓ (రిటర్నింగ్ ఆఫీసర్) మోసపూరితంగా వ్యవహరించారని ఆరోపించారు. వార్డు సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వార్డు సభ్యులుగా



గెలిచినట్లు గుర్తింపు కోసం మాత్రమే సంతకాలు తీసుకుంటామని చెప్పిన ఆర్ఓ, ఉపసర్పంచ్ ఎన్నిక తీర్మాన పత్రంపై చదవడానికి అవకాశం ఇవ్వకుండా చేతిని అడ్డుపెట్టి తొందరగా సంతకాలు చేయించుకున్నారని పేర్కొన్నారు. తమ సంతకాలను ఉపసర్పంచ్ అభ్యర్థికి మద్దతు తెలిపినట్లు తప్పుడు రికార్డుల్లో చూపించి దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉపసర్పంచ్ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదని, ఆ పదవికి సంబంధించిన ఎలాంటి అంగీకార పత్రాలపై సంతకాలు చేయలేదని స్పష్టం చేశారు. ఇది సంతకాల దుర్వినియోగం, తప్పుడు రికార్డుల సృష్టి, మోసానికి సంబంధించిన తీవ్రమైన అంశమని వారు పేర్కొన్నారు. ఈ అంశంపై డిసెంబర్ 15న చండూరు ఆర్డీఓకు డిసెంబర్ 16న నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు డిసెంబర్ 17న హైదరాబాద్ ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రాలు అందజేశామని, అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, సంతకాలు ఎవరు, ఎలా దుర్వినియోగం చేశారో నిర్ధారించి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, వివాదాస్పద ఉపసర్పంచ్ ఎన్నికను రద్దు చేసి, గెలిచిన వార్డు సభ్యుల సమక్షంలో మళ్లీ ఎన్నిక నిర్వహించాలని కోరారు. ఈ ఆరోపణలు చేసిన వారిలో 2వ వార్డు సభ్యుడు డబ్బు యాదయ్య, 3వ వార్డు సభ్యురాలు పగిళ్ల యాదమ్మ, 4వ వార్డు సభ్యురాలు నాగిళ్ల అంజమ్మ, 5వ వార్డు సభ్యుడు కొత్త లింగస్వామి, 7వ వార్డు సభ్యురాలు పగిళ్ల డవలమ్మ, 8వ వార్డు సభ్యుడు లపంగి మహేందర్, 9వ వార్డు సభ్యుడు ఎరుకల నిరంజన్ గౌడ్, 10వ వార్డు సభ్యురాలు వల్లపు హైమా ఉన్నారు.

# యూరియా ఇబ్బందులను తొలగించేందుకే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

**కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

యూరియా ఇబ్బందులను తొలగించేందు కు వ్యవసాయ శాఖ కొత్తగా ఖిఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ఖిను ప్రవేశపెట్టిందని కామే పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి అన్నారు.కామేపల్లి మం డలం లాల్య తండా తో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బుకింగ్ యాప్ పై రైతుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.సాగు విస్తీర్ణం ఆధారంగా రైతు లు నచ్చిన డీలర్ వద్ద యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు.కౌలు రైతులు కూడా యజమాని ఓటీపీతో బుకింగ్ చేసు కోవచ్చు అన్నారు.24 గంటల్లోపు ఎరువు లు తీసుకోకపోతే బుకింగ్ రద్దవుతుందని తెలిపారు.అవగాహన కొరకు ఏఈఓలు రైతులకు సహాయం చేస్తారని పేర్కొన్నారు. యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు సూచనలు : మొబైల్ నెంబర్ ను ఉప యోగించి రైతులు యూరియా బుకింగ్ అప్లికేషన్లో సులభంగా లాగిన్ అవ్వవ చ్చు.జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబా టులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకు ఎవరైనా తనిఖీ



చేయవచ్చు. యూరియా బుకింగ్ పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు,పట్టాదారులు, నాన్‌పట్టా రైతులు,కౌలుదారులు మాత్ర మే అర్హులు.గుర్తింపును నిర్ధారించడానికి బుకింగ్ను సురక్షితం చేయడానికి,పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ కు ఒక వన్‌టైమ్ పాస్వర్డ్ (ఓటీపీ) పంపబడుతుంది.రిటైలర్లు నివేదించిన రియల్ టైమ్ స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. బు కింగ్ విజయవంతంగా పూర్తయిన తర్వా త, మీ రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగు ల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయిం చబడుతుం దన్నారు.పంపిణీని సమర్ధ వంతంగా నిర్వహించడానికి సాగు విస్తీ ర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజిం చబ డ్డాయి.జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైల ర్ లేదా ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం నుండి బుక్ చేసుకున్న యూరి యాను కొనుగోలు చేసే సౌలభ్యం రైతుల కు ఉంది.మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు. (ఉదాహరణకు,1 ఎకరానికి 3 బ్యాగులు కేటాయించి నట్లయితే,మూడు వేర్వేరు రిటైలర్ల నుండి 3 బ్యాగులు కొనుగోలు చేయవచ్చు)సాగు ట్యాబ్లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడా నికి వీలు లేదని తారా దేవి తెలిపారు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుందని ఆ తర్వాత, ఉపయోగించకపోతే స్టాక్ను తిరిగి సిస్టమ్ లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటో మేటిక్గా గడువు ముగుస్తుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు బి.జగదీశ్వర్, భాస్కర్, దీపక్ రెడ్డి, పి. వేదిత, జి.ఉష, గాదె నాగయ్య, మాలోత్ రామ చందర్, భూక్య శ్రీరాము లు, జరపల అశోక్, ఎడ్లపల్లి శేషగిరిరావు, భూక్య బిచ్చాలు, భూక్య లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఉప సర్పంచ్... భార్య వార్డు మెంబర్

**పంచాయితీ పోరులో విజయం సాధించి చరిత్రను తిరగ రాసిన శెట్టి శ్రీనివాసరా వు, మాధవి దంపతులు**

**తాళ్లగూడెం లో ఒకే ఇంట్లో ఇద్దరు ప్రజా ప్రతినిధులు**

**కామేపల్లి,డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

ప్రతిష్టాత్మకంగా జరిగిన గ్రామ పంచా యతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించా రు.భర్త ఉప సర్పంచ్ గా... భార్య వార్డు సభ్యురాలుగా ఎన్నికయ్యారు.అందుకు సంబంధించిన వివరములు ఇలా ఉన్నా యి.కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం రాజకీయ చైతన్యవంతమైనది. ఈ పంచాయతీలో ఈనెల 14న పంచా యతీ ఎన్నికలు జరిగాయి.గ్రామానికి చెం దిన బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాస రావు నాల్గవ వార్డులో పోటీ చేసి సిపిఐ కూటమి అభ్యర్థిపై 26 ఓట్ల మెజార్టీతో గెలుపొంది పంచాయతీ ఉపసర్పంచిగా



ఎన్నికయ్యారు.శ్రీనివాస్ రావు కు ఎన్నిక ల్లో కాంగ్రెస్,టిడిపి,బిఆర్ఎస్ పార్టీలు మద్దతు నిచ్చాయి.ఆయా పార్టీల మద్దతు తో ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది సత్తా ను చాటి చెప్పాడు.తాళ్లగూడెం పంచాయ తీ చరిత్రను తద్వారా తిరగరాశారు.శ్రీని వాస రావు ను ప్రజలు ఎన్నికల్లో ఆదరిం చి ఆశీర్వదించారు.శ్రీనివాసరావు గత కొన్నేళ్లుగా గ్రామంలో నిర్వహిస్తున్న అనేక సామాజిక, సాంస్క ృతిక, చైతన్య, అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సైతం అతని గెలుపుకు నాంది పలికాయి.అదే విధం గా శ్రీనివాస్ రావు సతీమణి శెట్టి మాధవి కూడా 7 వార్డులో పోటీ చేసి 43 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. దీంతో ఒకే ఇంట్లో ఇద్దరు ప్రజా ప్రతినిధు లుగా ఎన్నికయ్యారు.భర్త ఉపసర్పంచిగా.. భార్య వార్డు మెంబర్ గా ఎన్నిక కావడం తో గ్రామస్తులు, గులాబీ పార్టీ శ్రేణులు, ఎన్నికల్లో మద్దతునిచ్చిన పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.వారిని అభినందిం చారు.ఘనంగా సన్మానించి వారి విజయా న్ని అభినందించారు.తాళ్లగూడెం పంచా యతీ చరిత్రలో బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ పదవిని కైవసం చేసుకోవటం ఇదే ప్రప్రదమం.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కలిసిన సర్పంచ్ అశ్విని..





**వైరా రూరల్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త )**

వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను వైరా లో ఆయన నివాసము నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ నూతన సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులను సన్మానించారు అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రభుత్వం గ్రామం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తుందని గ్రామంలోని సమస్యలను నివేదిక రూపంలో తయారుచేసి స్థానిక శాసనసభ్యులు రొందాస్ నాయకులు అందింలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,డాక్టర్ కాపా మురళీకృష్ణ, రంగా జనార్దన్, కే నరసింహారావు ,జేవిఅర్ దుగ్గిదేవర శ్రీను తదితరులు పాల్గొన్నారు

తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు శుక్రవారం వైరాలో పిసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావును మర్యాదపూర్వక కలిసినారు. కట్ల రంగారావు నూతన సర్పంచ్ అశ్వినికి శుభాకాంక్షలు తెలిపి గ్రామపంచా యతీని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు ,కట్ల శ్రీకాంత్ పాల్గొన్నారు

## ˜శెట్టి శ్రీనివాసరావును సన్మా నించిన బిఆర్ఎస్



**కామేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం పంచా యతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన బి ఆర్ ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాసరావు ను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా సన్మానించారు.తాళ్ల గూడెం పంచాయితీ చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఉప సర్పంచ్ గా ఎన్నికైనందుకు మండల బిఆర్ఎస్ మా జీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య సార ధ్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,స్థానికులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఘనవిజయం సాధించిన శెట్టి శ్రీనివాసరావు అభినంద నీయుడని పేర్కొన్నారు.స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.శ్రనివాసరావు సతీమణి శెట్టి మాధవి కూడా వార్డు స భ్యురాలుగా ఘనవిజయం సాధించి ఆదర్శంగా నిలిచినందుకు ఆమె కూడా వారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,మూడు కృష్ణ ప్రసాద్ నాయక్,మండల నాయకులు చిప్పలపల్లి శ్రీనివాస్ రావు,గుజ్జర్లపూడి సత్యం,పగడారపు రామ్మూర్తి,మంద రాజు, ముత్యం రామకృష్ణ, భద్రూనాయక్,కెళోత్ భాస్కర్,గుజ్జర్లపూడి సతీష్,శెట్టి సంతోష్ రావు,కృష్ణయ్య,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖనిజ సంరక్షణ వారోత్సవాలు

**మేళ్లచెరువు,డిసెంబర్19,ప్రభాతవార్త:**



గనుల, పర్యావరణ ఖనిజ సంరక్షణ వారోత్స వాలు మేళ్లచెరువు లోని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి . ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వ ర్యం లో నిర్వహించిన కార్యక్రమములో యూనిట్ హెడ్ యన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ గనుల,పర్యావరణ ఖనిజ సంరక్షణ కు మై హోమ్ ఇండస్ట్రీస్ సిమెంట్స్ ఎంతగానో కృషి చేస్తుందని ఆయన చెప్పారు. మైన్స్ సిబ్బంది పర్యావరణ , ఖనిజ సంరక్షణ సంబంధించి స్కిప్టులు , బహుమతుల అందజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ మైన్స్ జీఎం శ్రీనివాసరావు, పర్యావరణ ,ఖనిజ సంరక్షణ అబ్జర్వేషన్ టీమ్స్ ,అప్పల రాజు, నరేష్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.